జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 27 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 292 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

### పర్యావరణవేత్తలే పరిష్కారం కనుగొనాలి

న్యూఢిల్లీ,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచిక ప్రమాదకర స్థాయిలో నమోదైంది. అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైగా నమోదయ్యాయి. దీంతో

మిగతా1 2లో..

## 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

### సీఎం రేవంత్‌కు ఆర్ కృష్ణయ్య లేఖ

హైదరాబాద్,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన

మిగతా 2లో..



# సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

## అవార్డులను అందచేసిన రాష్ట్రపతి ముర్ము

## సూర్యవంశీ బాల పురస్కార్ స్వీకరణ

న్యూఢిల్లీ,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): న్యూఢిల్లీ వేదికగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఢిల్లీలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిన్నారులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు ధైర్య సాహసాలు, కళలు, సంస్కృతి, పర్యావరణం, ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడలు అనే ఆరు విభాగాల్లో సృజనాత్మకత చూపించిన వారికి అందించారు. అవార్డు గెలుచుకున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. వారి సాహసాలు, విజ్ఞానం దేశానికి గర్వకారణం ఆమె ప్రశంసించారు. వయసుకు మించి ధైర్యసాహసాలు, ప్రతిభను ప్రదర్శించే చిన్నారులకు 'వీర్ బాల్ దివస్' సందర్భంగా ఏటా పురస్కారాలు అందిస్తారు.

మిగతా 12లో..

# ప్రభుత్వంపై కేసీఆర్ సమరశంఖం

- నిధులు, నీళ్లు, నియామకాలపై మరోమారు జంగ్
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభలు
- పాలమూరు-రంగారెడ్డికి అన్యాయంపై నిలదీసే యత్నం
- మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి నేతలతో సమీక్ష



గజ్వేల్,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సమరశంఖం పూరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిన నేపథ్యంలో, మళ్ళీ 'నీళు –నిధులు–నియామకాలు' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే సమరం పూరించాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది. శుక్రవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో

మిగతా 12లో..



# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

- కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- సమ్మక్కసారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..
- 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల్లోని విశేషాలకు శిల్ప రూపం..
- అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ

మిగతా 12లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# సిట్ దూకుడు

హైదరాబాద్,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో భాగంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, 'ఆరా' పోల్ స్టాటజీస్ సంస్థ వ్యవస్థాపకుడు ఆరా మస్తాన్‌ను జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం శుక్రవారం విచారించింది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన నూతన సిట్ ఈ విచారణ ప్రారంభించింది. ఈ విచారణ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే రెండు సార్లు పోలీసులు ఆరా మస్తాన్‌ను ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈసారి విచారణలో భాగంగా ఆయన గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లను తిరిగి పరిశీలించి, కన్ఫర్మేషన్ కోసం అదే ప్రశ్నలను మరోసారి అడిగినట్లు తెలుస్తోంది. సిట్ అధికారులు 2020 సంవత్సరం నుంచి ఆరా మస్తాన్ వివిధ కీలక రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో మాట్లాడిన ఫోన్ కాల్స్ రికార్డింగ్స్‌ను సమగ్రంగా పరిశీలించారు. ఈ కాల్ డేటా ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందా? జరిగితే ఎవరి ఆదేశాల

మిగతా 2లో..

### ఆరా మస్తాన్ రెండోసారి విచారణ

### సిట్ విచారణకు సహకరిస్తానని చెప్పిన మస్తాన్



# మా అయ్య మొగోడు..

## తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు సవాల్ విసిరిన కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని

మిగతా 2లో..



## ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

### ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా

### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి

మిగతా 12లో..

## ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదం: టెక్కీ మృతి

హైదరాబాద్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి): అతివేగం ఓ యువకుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. నగరంలోని గచ్చిబౌలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ సాఫ్ట్‌వేర్ ప్రాణాలు కోల్పోయాడు. వరంగల్ జిల్లాకు చెందిన పునీత్ యాదవ్ (23) గౌలిదొడ్డిలోని ఓ హాస్టల్‌లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గత

మిగతా 12లో..

## హెచ్-1 వీసాల్లో జాప్యంతో

# తీవ్ర ఆందోళన

## సమస్యను అమెరికా దృష్టికి తీసుకుని వెళ్లాం

## విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడి




న్యూఢిల్లీ,డిసెంబర్26(ప్రజాజ్యోతి): అమెరికా హెచ్–1బీ వీసా అపాయింట్‌మెంట్ల షెడ్యూలింగ్‌లో జరుగుతున్న విపరీతమైన జాప్యం, ఆకస్మిక రద్దులపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వేలాది మంది భారతీయ నిపుణులు, విద్యార్థులు ఈ సమస్య వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అమెరికా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆరావళికి విజయోస్తు !

ఆరావళిపై సాగుతున్న అరాచకంపై ప్రజలు మేల్కొని ఉద్యమబాట పట్టడంతో కథ అడ్డం తిరిగింది. అంటే ప్రజా ఉద్యమాలకు బలం ఉందని తేలింది. ప్రజా ఉద్యమాలను న్యాయస్థానాలు సైతం అంగీకరిస్తున్నాయి. అందువల్ల సమస్యలపై ముఖ్యంగా పర్యావరణ సమస్యలపై పోరాటం చేయాల్సిందేనని ఆరావాళి మనకు హెచ్చరించింది. ఇది ఆరంభంగా తీసుకోవాలి. దేశంలో ఎక్కడిక్కడ ప్రజలు దేశ పర్యావరణ విధ్వంసంపై ఉద్యమించాలి. నదుల అనుసంధనం ద్వారా నీటి వృధాను అరికట్టేందుకు నడుం బిగించాలి. క్యాన్సర్ కారక పరిశ్రమలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. అన్నింటికి మించి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం అవసరం. ఇదంతా ఎందుకు చర్చించుకోవాలంటే ఆరావళిని కార్పోరేట్లకు ధారాదత్తం చేయాలన్న ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సుప్రీం ఆదేశాలతో అక్కడ తవ్వకాలకు స్వస్తి పలికింది. సహజసిద్దంగా, భారత్‌కు రక్షణ గోడలా ఉన్న ఆరావళి పర్వతాల్లో తవ్వకాలకు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ అనుకూల మీడియా సైతం వ్యతిరేకించడం విశేషం. ప్రజాందోళనలు అంతకంతకూ మృగ్యమైపోతున్న ప్రస్తుత కాలంలో ఉదయ్‌పూర్ నుంచి ఢిల్లీ దాకా ఉద్యమం రాజుకోవడం, పర్యావరణవేత్తలు, సామాన్య ప్రజలు అనే తేడా లేకుండా తమను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆరావళిని కాపాడేందుకు నడుం బిగించారు. కార్పొరేట్ లాభాలు తాత్కాలికమైనవి. పర్యావరణ నష్టాలు శాశ్వతమైనవని గుర్తించారు. అందుకే ఆరావళి జోలికి రాకుండా ఉద్యమించారు. ఢిల్లీ కాలుష్యంలో ఊపిరిసలుపక అవస్థలు పడుతున్న కేంద్ర పెద్దలు అరావళిని తమ తాబేదార్లకు తెగనమ్మే దిశగా అడుగులు వేయడం విస్మయం కలిగించక మానదు. ఎందుకంటే ఇప్పటికీ ఢిల్లీ కాలుష్య నివారణపై కదలిక కానరావడం లేదు. కాలుష్యం మూలాలను కనిపెట్టడం లేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తున్నా, ప్రజలు ఆందోళన చెందుతున్నా కార్యాచరణ శూన్యం ఈ దశలో ఆరావళిపై జరిగిన పోరాటం గుర్తుకు తెచ్చుకోవాల్సిందే. ఆలస్యంగానైనా లెంపలు వేసుకుని అరావళి రక్షణపై, ముఖ్యంగా గనుల తవ్వకంపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఉత్తర్వులు జారీచేయడం ప్రజాభీష్టానికి లభించిన ఘనవిజయంగా చూడాలి. ప్రజల నిరంతర అప్రమత్తతే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని నిరూపితం అయ్యింది. ర్యావరణ పరిరక్షణకూ అప్రమత్తతే రక్షణ కవచమని ఇప్పుడు ఆరావళి సాక్షిగా తేలిపోయింది. ఆరావళి పర్వతాలకు ప్రస్తుతానికైతే ముప్పు తప్పింది. కార్పొరేట్ గద్దలకు ప్రకృతి సంపదను దోచిపెట్టాలన్న దురాలోచన వెనుకపట్టు పట్టింది. ఎత్తు పేరుతో పర్యావరణాన్ని చిత్తు చేయాలన్న ఎత్తుగడ ప్రజాగ్రహం ముందు వీగిపోయింది. ఎడతెగని రైతుల పోరాటం ఫలితంగా కార్పొరేట్లకు సాగును కట్టుబానిసను చేయాలన్న పన్నాగం విఫలమై నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నట్టే, దేశవ్యాప్తంగా రగులుతున్న ఆరావళి నిరసనలకు తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఎక్కడో పర్వతాలు, అడవులు.. ఎవరు తవ్వుకుంటే మనకేమీ అనుకునే రోజులు కావివి. భూమి మీద ఉండే ప్రతి పుట్టా, చెరువూ దేనికవే పర్యావరణ వ్యవస్థలకు ఆయువుగా నిలిచి ప్రాణాధారాలుగా పనిచేస్తాయి. భూమి మీదున్న అతిపురాతన పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళికి ఉన్న ప్రాముఖ్యం తెలియంది కాదు. మన పురాణాలు, ఉపనిషత్తులు, వేదాల్లో దీని ప్రస్తావన ఉంది. మన దేశానికి ఉత్తరాన పెట్టని కోటగోడలా నిలుస్తున్న హిమాలయాల కంటే ఆరావళి పర్వతాలే పురాతనమైనవి. దాదాపు 700 కిలోమీటర్ల పొడవున్న ఈ పర్వతశ్రేణి మరో రకంగా రక్షణ దుర్గంలా నిలుస్తున్నది. పడమర నుంచి తూర్పు ప్రాంతాలకు వీచే వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించి, థార్ ఎడారి విస్తరణకు లక్ష్మణరేఖలా నిలువడం దీని ప్రత్యేకత. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలను చల్లగా చూసే కొండదేవరగా ఆరావళిని చెప్పుకోవచ్చు. ఇక కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ఊపిరితిత్తుల్లాంటివని చెప్పకతప్పదు. అలాంటి ఆరావళిని కార్పొరేట్, రియల్ ఎస్టేట్ శక్తులు ఇప్పటికే మైనింగ్‌తో, చెట్ల నరికివేతతో చెరపట్టి చేయాల్సిన నష్టం చేస్తూనే ఉన్నాయి. మరోవైపు ప్రాజెక్టుల పేరిట ప్రభుత్వాలు వేల ఎకరాల అడవులను ధ్వంసం చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవాల్సిన కేంద్రం మరింతగా దూకుడు పెంచి తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని చూసింది. దీనివల్ల మనకు తీరని నష్టం అని తెలిసినా పట్టించుకోలేదు. ఆరావళిని అంగడి సరుకుగా మార్చేందుకు, గనుల తవ్వకానికి రాచబాట పరిచేందుకు మోదీ సర్కార్ చేసని ప్రయత్నాలపై దెబ్బపడింది. వంద మీటర్ల ఎత్తువరకు మాత్రమే తవ్వకాలు జరపొచ్చని, అంతకన్నా ఎత్తున్నవి మాత్రమే పర్వతాలుగా పరిగణించాలని వితండవాదం చేసింది. శాస్త్రీయ విధానంలో ఏది అడవి, ఏది కాదనేది తేల్చిచెప్పాల్సిన కేంద్రమే ఎత్తును బట్టి అనుమతులను నిర్ధారించడం ద్వారా పర్యావరణ విధ్వంసానికి తోవ వేసింది. ఎత్తును బట్టి ఆరావళి పర్వతాలకు నిర్వచనమిచ్చే విధానాన్ని సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా నియమించిన కమిటీ కూడా తిరస్కరించింది. దాన్ని తోసిరాజని కోర్టు ముందు సలహాదారుగా ఆ ప్రతిపాదనే ఉంచి పక్కదారి పట్టించింది. అయితే ప్రజా ఉద్యమాన్ని కోర్టు కూడా పరిగణించింది. ఆరావాళి జోలికి వెళ్లవద్దని తేల్చింది. ఆయా రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో ఢిల్లీ కాలుష్యంపై ప్రజలు పోరాడాలి. అప్పుడే దేశానికి విముక్తి కలుగుతుంది. కాలుష్యంతో ఢిల్లీలో ఉండలేక పోతున్నానని కేంద్రమంత్రి నితిని గడ్కరీ స్వయంగా చెప్పడం చూస్తుంటే ఢిల్లీలో ఎంతటి దారుణ పరిస్థితులు ఉన్నాయో గమనించవచ్చు. అందువల్ల కేంద్రమే స్వయంగా రంగంలోకి దిగి రాజధానిని కాలుష్యం నుంచి బయటపడేసే మార్గాలను వెతకాలి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

మేరకు జరిగింది? అనే అంశాలపై సిట్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. సిట్ అధికారుల విచారణ అనంతరం ఆరా మస్తాన్ మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ తనను ఈరోజు విచారణకు రావాలని పిలిచిందని అన్నారు. అధికారుల పిలుపు మేరకే తాను హాజరయ్యానని తెలిపారు. గతంలో అడిగిన ప్రశ్నలనే మరోసారి అడిగి, తన వాంగ్మూలాన్ని నిర్ధారించు కున్నారని వెల్లడించారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని చెప్పుకొచ్చారు. తన ఫోన్ ట్యాపింగ్ 2020 సంవత్సరం నుంచే జరుగుతోందన్న అనుమానం ఉందని తెలిపారు. అప్పటి నుంచి తన కాల్స్, కమ్యూనికేషన్‌పై నిఘా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని విచారణలో సిట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిట్ ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిందని ఆరా మస్తాన్ అభిప్రాయపడ్డారు. గతంతో పోలిస్తే ఇప్పుడు విచారణ మరింత సమగ్రంగా, స్పష్టంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. నూతన సిట్ దర్యాప్తు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసు త్వరలోనే ఒక స్పష్టమైన దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే అవసరమైతే మరోసారి విచారణకు పిలుస్తామని సిట్ అధికారులు తనకు చెప్పారని అన్నారు. తాను చట్టపరమైన ప్రక్రియలకు పూర్తిగా సహకరిస్తానని, నిజాలు బయటకు రావాలన్నదే తన ఆకాంక్ష అని ఆరా మస్తాన్ స్పష్టం చేశారు. ఈ కేసులో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తోండటంతో రానున్న రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని రాజకీయ, న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు తుది ఫలితం రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..



మొదటిపేజీ తరువాయి..

నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ



కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గ్ద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గ్దదె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు. గ్దదెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి. మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కాలుష్యంపై సుప్రీం చీఫ్ జస్టిస్ ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాజధాని నగరంలో తీవ్ర కాలుష్యంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్య సంక్షోభానికి పర్యావరణ నిపుణులు సమర్థవంతమైన పరిష్కారాన్ని కొనుగొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. 'ఢిల్లీని పీడిస్తున్న వాయు కాలుష్య సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ఉ



పశమనం కలిగించే విధానాల కంటే.. దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు అవసరం. ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారుతున్న ఈ వాయు కాలుష్య సమస్యకు నిపుణులు పరిష్కారం కనుగొంటారని నాకు నమ్మకం ఉందని అన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. శుక్రవారం ఉదయం రాజధాని నగరంలో గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో నగరంలో ఓవరాల్ ఏక్యూఐ లెవెల్స్ 305గా నమోదైంది. అత్యధికంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచిక 390గా నమోదైంది. బవానాలో 379, నరేలా ప్రాంతంలో 356, ఆర్కే పురంలో 320గా ఏక్యూఐ నమోదైంది. నగరంలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత మెరుగ్గా నమోదైంది. ఔ÷ూఎ÷ ద్వారకలో 253, అరబిందో మార్గ్ (258), మందిర్ మార్గ్ (234), ఎఉఎ విమానాశ్రయం ÷3 (239)గా గాలి నాణ్యత నమోదైంది.

## 42శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మా అయ్య మొగోడు..

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్






విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్‌ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్‌ఎస్‌కు జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్‌ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# స్లేట్ పాఠశాలలో మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమం






**జన్నారం, డిసెంబర్26(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సెన్స్ పాఠశాలలో శుక్రవారం రోజున స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్(ఎంయుఎన్) మరియు లోకసభ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు పాఠశాలల విద్యార్థులు పాల్గొని వివిధ దేశాలు మరియు పార్లమెంటు సభ్యుల పాత్రను పోషిస్తూ అంతర్జాతీయ జాతీయ అంశాలపై సార్ధకమైన చర్చలు నిర్వహించారు. విద్యార్థులు తమ వాదనల ద్వారా విమర్శాత్మక ఆలోచన సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలపై లోతైన అవగాహన ప్రదర్శించారు. మోడల్ యునైటెడ్ నేషన్స్ లో అంతర్జాతీయ శాంతి, భద్రత, పర్యావరణ సమస్యలు వంటి అంశాలపై చర్చలు జరగగా, మోడల్ లోకసభలో దేశాభివృద్ధి సామాజిక సమస్యలు ,ప్రజా సంక్షేమ విధానాలపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు నాయకత్వ గుణాలు సంభాషణ నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి స్లేట్ విద్యాసంస్థల్లో భవిష్యత్తులో ఇలాంటి విద్యా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వివేకానంద హై స్కూల్, అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ ల ఛైర్మన్ సొగాని కొమురయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇంతటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించిన స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వేదం పాఠశాల ఛైర్మెన్ భూపాల్,కరీంనగర్ సాధన పాఠశాల ఛైర్మెన్ శ్రీనివాస్, స్లేట్ గ్రూప్ ఆఫ్ ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, హైదరాబాద్ క్లారా హై స్కూల్ రమాదేవి, స్లేట్ స్కూల్ ప్రిన్సిపల్ శీరీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ద్రోహులు సిఐటియు నాయకులు

**మందమర్రి, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి) :** సిఐటియు నాయకులు హెచ్ఎంఎస్ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని, దీన్ని హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బేడ్డల విజయకుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, సిఐటియు నాయకులు స్థాయి మరిచి అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ ద్రోహులకు మాట్లాడే అర్హత లేదని పేర్కొన్నారు. రాజిరెడ్డి, మంద నర్సింహారావులు తెరచాటున ఉండి చేతకాని వారితో మాట్లాడిస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే రాజిరెడ్డి, మంద నర్సింహారావులు తామే ముందుకు వచ్చి జవాబు చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమం కోసం 1200 మంది ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల, సింగరేణి కార్మికుల మనోభావాలకు వ్యతిరేకంగా సమైక్యవాదమే మా నినాదమని మీ పార్టీలు మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. 1200 మంది యువకుల మరణాలకు సిపిఎం పార్టీ, సిఐటియు బాధ్యత కాదా? అని నిలదీశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కోసం సమ్మె చేయించిన మీరు వారికి ఏ హక్కులు సాధించి పెట్టారో దమ్ముంటే జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో అండర్‌గ్రౌండ్ బాయిల్లు మూతపడుతూ ఉండగా, కార్మికుల సంఖ్య కుదించుకుంటూ ఉండగా, అకారణంగా డిస్మిస్సులు

**హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ బేడ్డల విజయకుమార్**

జరుగుతున్నా, వీటన్నింటిపై మీ నాయకులు ఏనాడైనా పోరాటాలు చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో మరియు సకలజనుల సమ్మెలో మంద నర్సింహారావు, రాజిరెడ్డి తదితర మీ నాయకులంతా ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకలజనుల సమ్మెలో ముందుండి నడిపించిన నాయకుల్లో రియాజ్ అహ్మద్ ఒకరని, ఆయన ముందుండి పోరాటం చేసి అరెస్టు కూడా అయ్యారని గుర్తు చేశారు.

అసలు మీకు తెలంగాణ సింగరేణిపై మాట్లాడే నైతిక హక్కే లేదని హెచ్చరించారు. నాయకులను విమర్శించే ముందు శాస్త్రీయంగా విమర్శించాలన్నారు, లేకపోతే తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. సింగరేణిలో వరుస ప్రమాదాలు జరుగుతున్నప్పుడు అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ప్రశ్నించినది రియాజ్ అహ్మదేనని, కానీ సిఐటియు నాయకులు నోరు మూసుకుని యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించారని విమర్శించారు. మీ నాయకులు కార్మికుల కోసం చేసిన పోరాటాలు ఏవో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రియాజ్ అహ్మద్‌ను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని, స్థాయికి మించి మాట్లాడటం సరైంది కాదని హెచ్చరించారు.




# తహసీల్దార్ కార్యాలయంలో టప్పటడుగులు.. ఒకే వారసురాలిగా ధ్రువీకరణ!

- దరఖాస్తు పైఆర్ఐ విచారణ జరిపారా? లేదా?
- సర్టిఫికెట్స్ విచారణలో ఆర్ఐ విఫలం
- శాఖపరమైన చర్యలకు ఉన్నతాధికారులు వెనుకడుగు




**మంచిర్యాలరూరల్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో కుటుంబ ధ్రువీకరణ పత్రాల జారీ విధానంపై ప్రజల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 27 జులై 2025 రోజున దరఖాసుదారు బోగా లక్ష్మి,తన తండ్రి రాయమల్ల పోశం మరణానంతరం వారసత్వ ఆస్తులు పూర్తిగా తనకే దక్కాలని దుర్బుద్ధితో,మిగతా కుటుంబసభ్యులకు తండ్రి ఆస్తులు దక్కకూడదనే భావనతో తాను ఒక్కతే ఆస్తులకు వారసురాలిగా గుర్తింపు దక్కాలని తహసీల్దార్ కార్యాలయంలో కుటుంబ ధ్రువీకరణ దరఖాస్తు సమర్పించినట్లు సమాచారం. అట్టి కీలక దరఖాస్తుపై, విచారణ జరపాల్సిన గ్రామపాలన అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు సాధారణంగా క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఈఇద్దరు అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరించి, నామమాత్రపు విచారణ జరిపి"ఒక్కరే వారసురాలు" ధ్రువీకరించి డిప్యూటీ తహసీల్దార్‌కి ఆర్ఐ నివేదిక సమర్పించారు. సాధారణంగా నాయబ్ తహసీల్దార్ సర్టిఫికెట్స్ విచారించే సందర్భంలో దరఖాస్తుదారునికి చరవాణి ద్వారా సమాచారం తెలిపి నేరుగా కార్యాలయానికి పిలుపించుకొని దరఖాస్తుకు సంబందించి లోతుగా పరిశీలించి అమాయకపు ప్రజల వద్ద నుండి మధ్యవర్తులు మాయ మాటలతో డబ్బులు దండుకున్నారా అని అరా తీసే అధికారి అని తెలిసింది. అలాంటి అధికారి విధుల్లో విచారణ లోపాలు ఉండడం అనేది సాధారణ విషయంగా పరిగణించే అంశం కాదు.ధ్రువీకరణ పత్రం విషయం తెలుసుకున్న మిగతా వారసులు నేరుగా తహసీల్దార్ కార్యాలయంలోని గ్రామ పాలన అధికారిని, ఆర్ఐని దరఖాస్తుపై సమాచారం కోరగా వారు స్పందించలేదు అని సమాచారం. వారు స్పందించికపోవడంతో తహసీల్దార్ ను వివరాలు బాధితులు అడగ్గా తహసీల్దార్ వెంటనే కుటుంబ ధ్రువీకరణ పత్రం కోసం వాంగ్మూలం అందించిన **ప్రభుత్వ ఉద్యోగి కానిస్టేబుల్‌ను ఫోన్‌లో విచారించగా :** "వారెవరో నాకు తెలియదు.. నేను ఎలాంటి స్టేట్మెంట్ ఇవ్వలేదు" అని చెప్పడంతో ఒక్కసారిగా అధికారులు కంగుతిన్నారని తెలిసింది. తహసీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందించే ధ్రువీకరణ పత్రాల విషయంలో గ్రామపాలన అధికారి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విచారణలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే ప్రభుత్వ భూములు, పట్టా భూములకు పట్టా పాస్ బుక్ జారీ చేసే సందర్భంలో విచారణ బాధ్యతలు నిర్వర్తించే గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఇంత సీరియస్ పత్రాల విషయంలోనే ఇలా టప్పటడుగులు వేస్తే, మిగతా రెవెన్యూ పనుల్లో ఎలా వ్యవహరిస్తున్నారో అనేది సమాధానం లేని ప్రశ్నగా ప్రజల మనసుని తోలుస్తుంది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్త ధోరణిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాలి. "ఇలాంటి తప్పులు జరిగినా చర్యలు శూన్యం" అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రిమ్స్‌లో నూతన క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభం

– పేదలకు మెరుగైన వైద్యం అం దించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల కృషి – కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు








**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి) :** పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సం యుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర బొ గ్గు, గనుల శాఖ మంత్రి జి. కిష న్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆ దిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో రూ. 23.75 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించి న 50 పడకల క్రిటికల్ కేర్ సెం టర్ ను ఆయన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు ప్ర సూతి గది, మైనర్ ఓటీ, 13 పడకల ఐసోలేషన్ వార్డులను కూడా ప్రారంభించారు. అనం తరం ఆస్పత్రి ప్రాంగణంలో ఏ ర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తు న్నాయని వివరించారు. ము ఖ్యంగా వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవ కాశాలను పెంచే దిశగా చర్య లు తీసుకుంటున్నామని పేర్కొ న్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం రూ. 1.50 లక్షల కోట్లు వెచ్చి స్తోందని తె లిపారు. వైద్య విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, నా ణ్యమైన వైద్య సేవలు అందిం చేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ ఉత్పత్తులకు నా ణ్యమైన గిట్టుబాటు ధర కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతి వర్ష పు నీటిని సంరక్షించుకోవాలని సూచించారు. త్వరలోనే ఆది లాబాద్‌లో కేంద్రీయ విద్యాల యం ప్రారంభోత్సవం ఉంటుం దని ప్రకటించారు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారా వు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక వర్గాలు అ ధికంగా ఉన్నందున, వారి ఆరో గ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇ స్తామని అన్నారు. నేషనల్ హె ల్త్ మిషన్ కింద ఆరోగ్య, వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీ సుకుంటుందని తెలిపారు. మా తా, శిశు మరణాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉస్మానియా ఆసు పత్రి నిర్మాణం చేపడుతుందని ప్రకటించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సేవలను రూ. 5 ల క్షల నుండి 10లక్షలకు పెంచా మని, ఇప్పటివరకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ కింద రూ. 800 కో ట్లు మంజూరు చేశామని తెలి పారు. నూతనంగా 6,956 మంది స్టాఫ్ నర్సులను, 4,33 0 మంది డాక్టర్లను నియ మిం చినట్లు వెల్లడించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభు త్వం తనవంతు సహాయం చే స్తుందని హామీ ఇచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమ న్వయంతో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి తక్షణ చర్యలు చేప డుతున్నాయని మంత్రులు స్ప ష్టం చేశారు.ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని ఆదిలాబాద్ ఎంపీ జీ. నగేష్ అన్నారు.రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయితే ఆ దిలాబాద్‌తో పాటు సమీప జి ల్లాల ప్రజలకు అత్యుత్తమ వై ద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వైద్య రంగంలో ఈ ప్రాజెక్టు మైలురా యిగా నిలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంద ని చెప్పారు. అలాగే జిల్లాలో ప్రతిపాదిత ఎయిర్‌పోర్ట్ నిర్మా ణం ద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని పేర్కొ న్నారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు తో ఉపాధి అవకాశాలు పెరగ డంతో పాటు, పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. ఈ ప్రాజెక్టును సాధ్య మైనంత త్వరగా అమలు చే సేందుకు తాను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పూర్తి సహకారం అం దిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మా ట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజ లు కోరుకుంటున్న అభివృద్ధి ప నులు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు. రిమ్స్ ఆసుపత్రిని అత్యాధు ని క వైద్య సదుపాయాలతో అభి వృద్ధి చేయడం వల్ల పేద, మ ధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని తెలిపా రు. జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ఏర్పా టు కల నెరవేరే దిశగా అడుగు లు పడుతున్నాయని, ఇది ఆ దిలాబాద్ భవిష్యత్తును మా రుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్ర భుత్వం పనిచేస్తోందని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల శాసన సభ్యులు అనిల్ జాద వ్, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు విఠల్, కొమురయ్య జిల్లా గ్రం థాలయ చైర్మన్ నర్సయ్య, స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సిం గ్ రాథోడ్, జిల్లా వైద్యారోగ్య శా ఖ అధికారి నరేందర్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## ఎస్సైతో పెగడపల్లి సర్పంచ్ భేటీ




**జైపూర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రామగిరి రామన్న తన గ్రామ నాయకులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీధర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలోని శాంతి భద్రతలు, ప్రజల సమస్యలు, రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి పోలీస్ శాఖ సహకారం వంటి అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు.గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడం యువతను సరైన దారిలో నడిపించడం మత్తు పదార్థాల నియంత్రణ అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సర్పంచ్ రామన్న ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ గ్రామపంచాయతీ సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తామని శాంతి భద్రతల పరిరక్షణలో గ్రామ ప్రజలు కూడా భాగస్వాములుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు పడాల మల్ల గౌడ్, రాజ గౌడ్,రిక్కుల అంజిరెడ్డి,మద్దుల మల్లారెడ్డి, మద్దుల మనోహర్ రెడ్డి, ప్రభాకర్ చారి దూస భాస్కర్, బొప్పా రమేష్, పాలమాకుల రాజేందర్ రెడ్డి, రిక్కుల శేఖర్ రెడ్డి,నరెడ్ల కృష్ణారెడ్డి, పెనుగొండ రాజేశం, చిలకని శ్రావణ్, రామగిరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి-సాయిని ప్రసాద్ నేత




**జన్నారం, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని ఎస్.పి.ఎన్‌ది గ్రాండ్స్‌లో శుక్రవారం రోజున నేతకాని కుల సంఘం మరియు విద్యార్థి సంఘం సంయుక్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నేతకాని సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యార్థి నాయకుడు సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని విజయంతో మరింత బాధ్యత పెరుగుతుందని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఏ వాగ్దానాలు అయితే ప్రజలకు ఇచ్చి గ్రామాలలో విజయం సాధించడం జరిగిందో ఆ వాగ్దానాలు అమలు కోసం కంకణబద్దులుగా పనిచేయాలని కోరారు. పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పన, పారిశుద్ధ్యం, మెరుగైన మంచినీటి విధానాన్ని అందించి ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దే విధంగా పనిచేయాలని సర్పంచ్ లను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేతకాని కులసంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, జాడి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్, జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్, సీనియర్ నాయకులు జునుగురి మల్లయ్య, సుధాకర్ నందయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**జన్నారం,డిసెంబర్26(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున విశ్రాంత ఉద్యోగ సంఘ భవన ఆవరణలో నూతన ప్యాకెట్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు గోపి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పిట్ట రాజారావు, ప్రధాన కార్యదర్శి దుర్గం రాజలింగం,కార్యదర్శి గాబ్రియల్,కోశాధికారి యాద పుల్లయ్య, విశ్రాంత సంఘం కోశాధికారి రాజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ లచ్చన్న, సత్యనారాయణ,దశరత్,రాజమౌళి తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి అధికారులతో మర్యాదపూర్వక భేటీ

– గ్రామ అభివృద్ధి నిరుద్యోగ సమస్యలపై చర్చ




**జైపూర్: డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులతో సర్పంచ్ తన నాయకులతో కలసి శుక్రవారం సమావేశమయ్యారు.జైపూర్ మండలంలోని పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి తొ పాటు ఉన్నత అధికారులను పెగడపల్లి గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న తన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.గ్రామ అభివృద్ధి అంశాలు యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఈడీ చిరంజీవి ఇతర ఉన్నతాధికారులు సమస్యలను సానుకూలంగా పరిశీలించి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెగడపల్లి గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న తొ పాటు గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు పడాల మల్ల గౌడ్,రాజ గౌడ్,రిక్కుల అంజిరెడ్డి,మద్దుల మల్లారెడ్డి,మద్దుల మనోహర్ రెడ్డి,ప్రభాకర్ చారి,దూస భాస్కర్,బొప్పా రమేష్,పాలమాకుల రాజేందర్ రెడ్డి,రిక్కుల శేఖర్ రెడ్డి,నరెడ్ల కృష్ణారెడ్డి,పెనుగొండ రాజేశం, చిలకని శ్రావణ్,రామగిరి మధు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి

మహబూబ్‌నగర్‌లో ప్రారంభమైన పి వి ఆర్ క్రికెట్ టోర్నమెంట్

మహబూబ్‌నగర్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )<
జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో బి. పార్థు వినాయక రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పివి ఆర్ క్రికెట్ టోర్నమెంట్ శుక్ర వారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన





కార్యదర్శి ఏ.పి. మిథున్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన క్రీడలు మనసుకు ఉత్తేజం, శరీరానికి ఆరోగ్యం, జీవితానికి క్రమశిక్షణను అందిస్తాయి. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని ప్రతిభను మెరుగుపరుచుకోవాలి అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసిన మిథున్ రెడ్డి, అనంతరం ఆటగాళ్లతో కలిసి కొంతసేపు సరదాగా క్రికెట్ ఆడుతూ వారికి ఉత్సాహం నింపారు. క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమాలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# పార్టీలో కష్టపడిన వారికి ప్రాధాన్యం

క్రమశిక్షణ లోపిస్తే వేటు తప్పదు : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ హెచ్చరిక

జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి

దరఖాస్తులకు 29వ తేదీ వరకు గడువు

మహబూబ్‌నగర్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ పదవుల్లో అవకాశం లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్టు తెలిపారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల



దృష్ట్యా కార్పొరేటర్‌గా పోటీ చేయాలనుకునేవారు జిల్లా స్థాయి పదవులకు దరఖాస్తులు చేయక పోవడం మంచిదని సూచించారు. ఒకవేళ భవిష్యత్తులో పార్టీతోపాటు పదవి పరంగా కూడా సేవ చేయాలనే ఆసక్తి ఉంటే దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. జిల్లా పరిశీలకులు గంజి భాస్కర్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన, నిబద్ధతతో పనిచేసిన నాయకులకు తప్పక పదవులు కల్పిస్తామని వెల్లడించారు. పార్టీ లైన్ దాటి క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎవరైనా సరే వేటు తప్పదని స్పష్టం చేశారు. జిల్లాలో పార్టీ వ్యవహారాలపై తుదినిర్ణయం డీసీసీ అధ్యక్షుడిదే నని తెలిపారు. ప్రతి బ్లాక్‌కు — ఒక జిల్లా ఉపాధ్యక్ష పదవి, ప్రతి బ్లాక్‌కు — రెండు జిల్లా ప్రధాన కార్యదర్శులు, ప్రతి మండలానికి — ఒక కార్యదర్శి పదవి, జిల్లా స్థాయిలో — కోశాధికారి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి — ఒక అధికార ప్రతినిధి మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రతి 10 డివిజన్లకు — ఒక ప్రధాన కార్యదర్శి, ప్రతి 5 డివిజన్లకు — ఒక కార్యదర్శి, ఆసక్తి గల నాయకులు ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని డీసీసీ అధ్యక్షులు కోరారు. ఈ నెల 31 లేదా వచ్చే నెల మొదటి వారంలో జిల్లా పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించనున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ బెక్కరి అనిత, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, అమరేందర్ రాజు, వసంత, రాఘవేందర్ రాజు, బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ఓర్చలేక బోర్ స్టార్టర్ ను పెట్రోల్ పోసి *తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

వంగూరుడిసెంబర్26(ప్రజా జ్యోతి )
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామపంచాయతీ బోరు స్టార్టర్ ను



పెట్రోల్ పోసి తగలబెట్టారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంకునారమ్మ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఉన్న సమస్యలలో ఒకటవ ,రెండవ వార్డులలో నీటి సమస్యను తీర్చి, అదేవిధంగా గ్రామపంచాయతీ ఉన్న ఏకైక బోరు స్టార్టర్ ప్రాబ్లం ఉండడంతో వాటి సమస్యను కూడా పరిష్కరించారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం చూసి కొందరు దుర్మార్గులు బోర్ స్టార్టర్ ను పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లైన్మెన్ సంఘటన స్థలం చేరుకొని ఇది షార్ట్ సర్క్యూట్ కు వల్ల జరగలేదని కావాలని ఎవరు చేశారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా సంఘటన స్థలానికి పోలీసులు కూడా చేరుకొని విచారణ చేపట్టారు. కార్యక్రమంలో అంకు సురేందర్, వార్డ్ మెంబర్ మీసాల శివ, తాడెం రేణుక రవి. భాస్కర్ రెడ్డి. రాజు దొర , సల్వాది గోపాల్ ,సల్వాది అశోక్, రవీందర్, నిజాముద్దీన్, గోపాల్. ఎలక్ట్రిషన్ నరేందర్. వాటర్ మాన్ పర్వతాలు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోషిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):



బూర్గంపహాడ్ మండలం సారపాక కాంగ్రెస్ నేత యడమకంటి రోషిరెడ్డి అకాల మరణం చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు.కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలే నివని,అకాల మరణం చెందడం చాలా బాధాకర మని అన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల లో 42% శాతం ఇస్తామని మోసం చేసిన ప్రభుత్వం

స్థానిక సంస్థల ఎన్నికల లో బీసీ సర్పంచ్ ల గెలుపు ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితమే

జెడ్పిటిసి,మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:
నారాయణ పేట్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగాయని జనరల్ స్థానాలలో సైతం అధిక శాతం బీసీలే ఎన్నిక కావడం బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య ఉద్యమాలవల్లే సాధ్యమైందని, ఏ పార్టీ గొప్పతనం కాదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిన అధికార పార్టీ సర్పంచులను తమ వైపు మలుపు కోవడానికి సన్మానాల పేరిట నాటకాలకు తెరలేపిందని మోసపోవడానికి బీసీలు సిద్ధంగా లేరని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే , ఎంపిటిసి,, జెడ్పిటిసి,మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీజాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షు



లుఎడ్ల కుర్మయ్య లు మాట్లాడుతూ ఈనెల 29 తారీకు నుండి ప్రారంభమయ్యే శీతాకాల అసెంబ్లీ సమావేశా లలో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై, కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు కై బి ఆర్ఎస్,బిజెపి పార్టీలు అధికార పార్టీని నిలదీయాలని, కోరారు, ఈ కార్యక్రమంలో దత్తు ప్రకాష్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు కృష్ణ, గౌడుగు నర్సిములు, కుర్వ వెంకటేష్, శ్రీను, వాజీద్, సోఫి మజర్ హుస్సేన్, భీమప్ప, నర్సిములు, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల పైన సందర్శన

రైతు రుణమాఫీ కాని బాధితులతో సమావేశం .. ఎరుకల సంఘం సభ్యులతో మాట్లాడటం

మామిడి మార్కెట్ రైతులతో ముఖాముఖి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేడు కొల్లాపూర్ రాక

కొల్లాపూర్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :



కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న కల్వకుర్తి ఇరిగేషన్ ఎల్లూరు గ్రామ శివారులో పంప్ హౌస్ ను10.00 గంటలకు సందర్శన10.30 గంటలకు పాలమూరు రంగారెడ్డి ఎల్లూరు పంప్ హౌస్ సుదర్శన.11.00 గంటలకు పెండ్లవెల్లి మండల కేంద్రంలో499 రైతులకు రుణమాఫీ కాని బాధితులతో సమావేశం.11.30 కొల్లాపూర్ మరియు పెద్దకొత్తపల్లి ఎరుకల సంఘం సభ్యులతో మాట్లాడటం.12.00 గంటలకు కొల్లాపూర్ ముదిరాజ్ సంఘం సభ్యులతో సమావేశం.12.30 నర గంటలకు కొల్లాపూర్ మామిడి మార్కెట్ సందర్శన. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 25 టిఎంసిల మిగులు జలాలను తీసుకునే ప్రతిపాదన లతో 2025లో కేఎల్ఐ ప్రాజెక్టుకు రూ.2.990 కోట్ల వ్యయంతో ప్రారంభించారు ఈ ప్రాజెక్టును మూడు లిఫ్టులుగా విభజించారు కొల్లాపూర్ మండలం ఎల్లూరు వద్ద మొదటి లిఫ్టు పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బోడ వద్ద రెండో లిఫ్టు నాగర్ కర్నూల్ మండలం గుడిపల్లి వద్ద మూడో లిఫ్టు నిర్మించారు. మొదటి లిఫ్టు నుంచి 13 వేల ఎకరాలకు సాగునీరు రెండో లిఫ్టు నుంచి 47 వేల ఎకరాలకు సాగునీరు మూడో లిఫ్ట్ నుంచి 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు మొత్తము 3.40 లక్షల



ఎకరాల కు నీరన్నించేందుకు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు కేఎల్ఐ కాలువల నిర్మాణం రిజర్వాయర్లు నిర్మాణం పూర్తి చేసుకునే కేఎల్ఐ ద్వారా స్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అంది అవకాశం ఉంటుంది.
వీటిని సందర్శించి పరమశించి రైతులను మళ్లీ తిరిగి నాగర్ కర్నూల్ కు ప్రయాణం చేరుకుంటుంది అని సమాచారం ఉన్నది.

# భారత గడ్డపై సిపిఐ కి 100 సంవత్సరాల ఉత్సవాలు

మండల కార్యదర్శి తుమ్మల శివుడు..

కొల్లాపూర్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:
మొలచింతలపల్లి గ్రామలో సిపిఐ పార్టీ 100



సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో సిపిఐ పార్టీ జెండా ఎగరవేసి కేకు కట్ చేసి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్న సిపిఐ నాయకులు. కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు మాట్లాడుతూ. సమ సమాజ స్థాపన ధ్యేయంగా సిపిఐ ముందుకెళ్తుంది అని భారతదేశా నికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన రాజకీయ పార్టీలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందు వరుసలో ఉన్నది భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికుల కోసం కర్షకుల కోసం అసంఘటిత కార్మికుల కోసం అనేక సంఘాలను నిర్మించి పోరాటం చేసి వారి యొక్క హక్కులను సాధించుకో వడంలో కీలకపాత్ర పోషించింది తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో ముందుండి 4500 ప్రాణాలను అర్పించి తెలంగాణను నైజాం నవాబ్ నుండి తెలంగాణను సాధించుకోవడం జరిగింది మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాటం చేయడం జరిగింది .1925 డిసెంబర్ 26న భారతదేశంలో పురుడు పోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ CPI 2025 డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది అప్పటినుంచి ఇప్పటి వరకు దేశంలో అధికారంలో లేకున్నా దేశంలో నలుమూలల ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉంది ఎర్ర జెండా మోసేటటువంటి ప్రతి ఒక్క మనిషి నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసే వాళ్లే కమ్యూనిస్టు పార్టీలో ఉండడం జరుగుతుంది దేశంలో అనేక పార్టీలు జెండాలు పుట్టినాయి గిట్టినాయి కానీ ఈ భారత దేశంలో ఎర్ర జెండా ఇంకా రెపరెపలాడుతూనే ఉంటుంది అని మాట్లాడారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి జంగం శివుడు. పబ్బతి లక్ష్మయ్య. శివకుమార్. రాఘవేంద్ర. గోవింద్ రెడ్డి. కేశవులు. శ్రీరాములు. శ్రీశైలం. రాముడు. వజీర్. మల్లేష్. బంగారయ్య. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజం కోసం శతాబ్ద పోరాటాల పునరంకితం

– పేదలందరి రక్షణ కవచమే సిపిఐ

మహబూబ్‌నగర్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి బ్యూరో )
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్‌లోని సురవరం వెంకటరాంరెడ్డి భవనంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఎం. నరేందర్ రెడ్డి, కామ్రేడ్ ఎండి హాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని సిపిఐ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం పట్టణ కార్యదర్శి కోటకద్ర నరసింహ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎం. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత వందేళ్లుగా పేద ప్రజల పక్షాన నిలబడి అనేక ప్రజా ఉద్యమాలు నడిపిన ఘనత సిపిఐకే దక్కుతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ మాట్లాడుతూ కష్టజీవుల వెన్నంటే సిపిఐ నిలబడిందని, బ్రిటీష్ సామ్రాజ్యవా దానికి వ్యతిరేకంగా అనేకమంది నాయకులు జైలు జీవితం గడిపారని తెలిపారు. భూమి కోసం జరిగిన పోరాటాల్లో 4500 మంది కమ్యూనిస్టులు రక్తార్పణ చేశారని గుర్తుచేశారు. జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న దేశవ్యాప్త బహిరంగ సభను లక్షలాదిగా విజయవంతం చేయాలని, జిల్లాల నుంచి వందలాదిగా పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు సిపిఐ శతాబ్ద ఉద్యమాలను ఘనంగా కొనసాగిస్తుందని, "దున్నేవాడికి భూమి" నినాదాన్ని ప్రజల్లోకి తెచ్చినది కమ్యూనిస్ట్ ఉద్యమమేనని నాయకులు పేర్కొన్నారు. దేశంలో ప్రత్యామ్నాయం దిశగా సిపిఐ ముందుకు సాగుతుందని, సమ సమాజ స్థాపన, సోషలిజం సాధన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక, కర్షక, మహిళ, యువత, విద్యార్థి వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగుతాయని చెప్పారు. దేశ ప్రజలందరినీ కుల–మతాలకు అతీతంగా సంఘటితం చేయడానికి సిపిఐ అహర్నిశలు ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సురేష్ కొండపల్లి, రాము, కె. పద్మావతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహేష్, సత్యనారాయణ రెడ్డి, చాంద్ భాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, గంటల శ్రీను, ఎస్కే దావీద్, ఇందిరక్క, అంజమ్మ, పుష్ప, హరి, నరసింహులు, ఎల్. పెంటయ్య, రమేష్, గుడ్ భాషా తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న 252 జీవోను సవరించాలి

నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ చేయాలి

టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ జీఓ నెం.252ను తక్షణమే సవరించాలని జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ఎల్. చందునాయక్ ప్రకటనలో డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఈ జీఓ అమలవుతుండటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు హక్కుగా



అందించాల్సిన అక్రిడేషన్ కార్డుల్లో కోత విధించడం తగదని, గతంలో అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అక్రిడేషన్ కార్డులను వెంటనే పునరుద్ధరించాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే జర్నలిస్టులకు అందించాల్సిన ఆర్టీసీ బస్ పాస్‌కు సంబంధించిన స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరారు. కొత్త జీఓ ప్రకారం అన్ని మండలాలకు, అన్ని పత్రికలకు అక్రిడేషన్ కార్డులు వచ్చే పరిస్థితి లేదని, రూరల్ సెంటర్ల పేరుతో పనిచేస్తున్న అనేక మంది ఫీల్డ్ జర్నలిస్టులు అక్రిడేషన్‌కు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలో ఒక పత్రికకు రెండు, మూడు కార్డులకు మించి అక్రిడేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి 252 జీవోలో లేదని ఇది తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 252 జీఓ జర్నలిస్టుల్లో గందరగోళం, ఆందోళనను సృష్టించిందని, జర్నలిస్టులను విభజించే విధంగా ఉన్న ఈ జీఓను ప్రభుత్వం పునఃసమీక్షించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగానికి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు పట్టుకొమ్మలుగా పనిచేస్తున్నారని అలాంటి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు నిబంధనలు కఠిన తరం చేస్తూ కోతలు విధించే విధంగా ప్రభుత్వం జీవో తీసుకురా వడం బాధాకరమన్నారు. డిజిటల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్ల విస్తరణతో జర్నలిజం స్వరూపమే మారిపోయిందని, డెస్క్ జర్నలిస్టులు కూడా ఫీల్డ్‌లో పనిచే యాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ నేపథ్యంలో డెస్క్–ఫీల్డ్ అనే భేదాన్ని కొనసాగించడం సరికాదన్నారు. వేజ్ బోర్డులు లేకపోవడం, కార్మిక చట్టాలు అమలుకాకపోవడం వల్ల జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, నెల తిరిగినా జీతాలు అందని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అక్రిడేషన్ పేరుతో కోతలు విధించడం అత్యంత అన్యాయమని విమర్శించారు. అక్రిడేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వమే జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని చందునాయక్ స్పష్టం చేశారు.

# సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 2వ వార్డులో మూడు నూతన ట్రాన్స్ఫార్ల ప్రారంభం

–పెద్దమారూర్ గ్రామంలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం సర్పంచ్ కేతపాగ జయమ్మ

చిన్నంబావి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)
చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారం అనంతరం అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా.కొనసాగుతున్నాయి. ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా నూతన సర్పంచ్ కేతపాగ జయమ్మ ఉపసర్పంచ్ మూగి నరేష్ యాదవ్ 1,2,వ వార్డ్ నెంబర్లు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు.ప్రమాణస్వీకారం జరిగిన కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే గ్రామంలో మూడు నూతన ట్రాన్స్ఫార్లను ఏర్పాటు చేసి ప్రారంభించడం ద్వారా పాలకవర్గం అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను చాటింది. గత పదేళ్లుగా గ్రామంలో ఇండ్ల మధ్య ఉన్న ట్రాన్స్ఫార్మర్‌తో 11/33 కేవీ విద్యుత్ లైన్ కారణంగా గ్రామ ప్రజలు





నిత్యం ప్రమాదభయంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొని ఉందని సర్పంచ్ తెలిపారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో విద్యుత్ సరఫరాను విభజించి, వేర్వేరు అవసరాలకు ప్రత్యేక ట్రాన్స్ఫార్లను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. రైతుల కోసం ప్రత్యేక వ్యవసాయ ట్రాన్స్ఫారం, త్రాగునీటి సరఫరాకు అవసరమైన బోరు బావుల కోసం ప్రత్యేక ట్రాన్స్ఫారం, అలాగే గ్రామ వీధుల్లో ఏర్పాటు చేసిన వీధి దీపాలకు మరో ప్రత్యేక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ సరఫరా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మారిందన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేతపాగ జయమ్మ మూడు నూతన ట్రాన్స్ఫార్లను అధికారి కంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల ప్రాణభద్రతకే అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, భవిష్యత్తులో కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగి నరేష్ యాదవ్, వార్డు సభ్యులు శారద, మూలే లక్ష్మి , మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు రావు, చుక్కారావు, మూగి కురుమయ్య, మూలే రామకృష్ణ, గడ్డం శివకే శివ, మూగి నరసింహ, కర్ణయ్య, పరశురాముడు, మూగి లోకేష్ యాదవ్ కే శివకృష్ణతో పాటు విద్యుత్ శాఖ లైన్మెన్ అధికారులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం సమష్టిగా పనిచేస్తుం దని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# చిన్నమారూర్‌లో గొర్లకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ, సర్పంచ్ ఉప సర్పంచ్

చిన్నంబావి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో నూతన సర్పంచ్ మద్దూరి శంకర్, ఉపసర్పంచ్ పింజారి భాష ఆధ్వర్యంలో పశువైద్య శాఖ సహకారంతో



మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను ప్రతి యాదవ సోదరులు తమ మేకలు, గొర్రెలకు తప్పనిసరిగా వినియోగించి రోగాల నుంచి రక్షణ పొందాలని సూచించారు.ముందస్తు జాగ్రత్తలతో పశుసంపదను కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గూడపు శివారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గొల్ల బాలపీరు, గొల్ల మహేష్, గొల్ల కురుమయ్య, గొల్ల రామచంద్రయ్యతో పాటు యాదవ సంఘ సభ్యులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించారు



**హనుమకొండ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహా నగరంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఏ. సుదర్శన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన అడ్వకేట్ జనరల్కు దేవాలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి మహాదాశీర్వచనం నిర్వహించి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ సీఐ కరుణాకర్తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో సౌత్ సెంట్రల్ రైల్వే సీసీఎం శ్రీమతి ఇతి పాండే తదితరులు ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచినీటి సౌకర్యం, ప్రసాదాల పంపిణీ తదితర ఏర్పాట్లను దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్ పర్యవేక్షించారు. శుక్రవారం వరుసగా సెలవులు రావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారని శ్రీ భద్రకాళీ దేవస్థానం కార్య నిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రాముల సునీత తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ పోటీలను విజవంతం చేయాలి

## వరంగల్ జిల్లా షూటింగ్ బాల్ అసోషియేట్ ప్రధాన కార్యదర్శి రమేష్





**పర్వతగిరి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో పల్లవి మోడల్ స్కూల్ యందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ (షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు అనుబంధం) ఆధ్వర్యంలో 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా సంబరాలకు అన్నారంలోని పల్లవి మోడల్ స్కూల్ వేదిక కానుంది. పోటీలు 2025 డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 1 వరకు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఎంపికైన జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నాయి. యువ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీయడం, రాష్ట్రంలో షూటింగ్ బాల్ క్రీడను మరింత అభివృద్ధి చేయడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు హాజరై క్రీడాకారులను ఉత్సాహపరచనున్నారు. షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా, పోటీలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసోసియేషన్ బాధ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా షూటింగ్ బాల్ అసోషియేట్ ప్రధాన కార్యదర్శి రమేష్, అధ్యక్షులు నాగయ్య, పల్లవి మో స్కూల్ చైర్మన్ రాచకొండ అశోక్ చారి గారు, డైరెక్టర్ కె రమేష్, తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య, స్పోర్ట్స్ కోర్డినేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడద్దు...అండగా ఉంటాం - పుట్ట మధుకర్

- ఓటమి గెలుపుకు పునాది అనుకోవాలి
- పలు బాధిత కుటుంబాలను సంబంధించిన
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్







**పలిమెల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని పలు గ్రామాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటనలో భాగంగా శుక్రవారం రోజున ప్రజలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ అధైర్య పడొద్దు అండగా ఉంటామని అన్నారు. మండలం సర్వాయి పేట గ్రామంలో లంగరి రవీందర్ నివాసంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యి స్వార్థ ప్రయోజనాల కోసం నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ క్యాడర్ ధైర్యమే పార్టీకి బలమని, అధైర్యపడద్దు అండగా ఉంటామని, ప్రజా తీర్పును గౌరవించి ప్రజలకు అందుబాటులో ఉండాలే కానీ మనోధైర్యం కోల్పోవద్దని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. మండలానికి చెందిన ఓ నాయకులు పార్టీ మారితే అన్నా మేమున్నాం అంటూ ఈ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని ఏదో కోల్పోయామనే భావన ఉండవద్దని, ఓటమి గెలుపుకు పునాది అని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేశారని ఆయన కొనియాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో బాగస్వాములం కావాలన్నారు. ప్రజల గుండెల్లో గులాబీ జెండా చెరగని ముద్రలా ఉంటుందని, పరిస్థితుల కారణంగా ప్రజాతీర్పు మారుతుందన్నారు. అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు మనకు అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం మండలం లో ఇటీవల మరణించిన సర్వాయి పేట గ్రామంలోని చేతరాసి సురేష్ మరియు పంకెన గ్రామంలోని సోదారి బక్కయ్య, ఎర్ని ఉషయ్య, కల్వపెల్లి లక్ష్మి ల బాధిత కుటుంబాలని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాస్, పెండ్యాల మనోహర్, అంకారీ ప్రకాష్, తడుకల రమేష్, మాదే సత్యనారాయణ, ఆలం సత్యనారాయణ, క్రిష్టయ్య తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఈగ మల్లేశం



**వర్ధన్నపేట డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల కేంద్రంలో కోమండ్ల వెంకట్ రెడ్డి-గడ్డం సంతోష్ గురుస్వాముల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గురుస్వాములు అందచేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ పూజా కార్యక్రమంలో సిలివేరు కుమార స్వామి, తూళ్ళ కుమార స్వామి, తుమ్మల యాకయ్య, కరిమిల్ల సంపత్ రావు, పెద్దూరి సంజీవ రావు, వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అరూరి



**వర్ధన్నపేట డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం, రామోజీ కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన పాలబిందెల కూమార్ (డ్రైవర్ కూమార్) తండ్రి ఐన వీరమల్లు ఇటీవల మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చుల సాయన్న సతీమణి లలిత గుండెపోటుతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన కొండేటి రమేష్, భాస్కర్ ల తండ్రి ఐన సాయిలు ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్.



# నల్లబెల్లి గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వర్ధన్నపేట డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి గ్రామంలో సీయోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని పాస్టర్ ప్రకాష్ అయ్యగారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్తో పాటు వార్డు సభ్యులు బిర్రు సబితా చంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. భక్తి గీతాలు, ప్రార్థనలు నిర్వహించడంతో సీయోను ప్రార్థన మందిరం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# ఓసీల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి

- తెలంగాణ ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు



**వెంకటాపురం,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఓసి సింహ గర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఓసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ..ఓసి సామాజిక వర్గంలో రాజులు,రెడ్లు,కమ్మ,ఎలమ,బ్రాహ్మణ,ఆర్యవైశ్య తదితర ఆరు కులాలు ఉన్నాయని,అగ్రవర్ణాలలో కూడా అత్యంత పేదవారు కూడా ఉన్నారని అన్నారు. రాజ్యాంగం రాసుకొని చాలా సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ సామాజిక వర్గాలకు ఎటువంటి రిజర్వేషన్లు కానీ,ఉద్యోగాలు కానీ,లేక చాలా వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న ఓసి సామాజిక వర్గానికి ఒరుగుతున్నది ఏమీ లేదని,ఈ సామాజిక వర్గాలలో పేదవారికి రిజర్వేషన్లలో పెంపు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రకులాల్లోని పేదలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వాలు దిగి రావాలని అందుకు జనవరి 11న ఆదివారం సాయంత్రం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హనుమకొండ మహానగరంలో ఓసీల సింహగర్జన మహాసభను నిర్వహిస్తున్నామని,ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఓసి జాయింట్టెక్షన్ కమిటీ,ఆయా ఓసి కుల సంఘాలు,మహిళా సంఘాలు,పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కొమరెల్లి భూమి రెడ్డి,ములుగు జిల్లా రెడ్డి సంఘం మహిళ అధ్యక్షులు రెడ్డి సంధ్యారెడ్డి,నాగారం అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి,వెలిగందుల మాధవ్,వెంకటాపురం మండల ఓసి సామాజిక వర్గ నాయకులు,వేల్పురి లక్ష్మీనారాయణ,సూరపునేని నాగేశ్వరరావు,పోలిన నవీన్ కుమార్,పుల్లారావు,బచ్చు పూర్ణచందర్,సోమశేఖర్,వేల్పూరి రాజేష్,మోదాల సంతోష్,వేల్పూరి శ్రీనివాస్,పిట్ట సాయిబాబు,నరసింహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

- బాధితుడికి 9 లక్షల ఎల్ఓసి అందజేత



**వర్ధన్నపేట డిసెంబర్ 26, ప్రజా జ్యోతి :** ఆపదలో నేనున్నానంటు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ఎవరైనా అనారోగ్యంతో భాద పడుతు ఉన్న వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వెంటనే సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తున్న ఎమ్మెల్యే నాగరాజ. వర్ధన్నపేట్ నియోజకవర్గంలోని పంతిని గ్రామానికి చెందిన మేడిశెట్టి శ్రీధర్ అనారోగ్యం తో బాధపడుతు గుండె ఆపరేషన్ కొరకు నిమ్స్ హాస్పిటల్ లో చేరగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ వో సి 900000/ (తొమ్మిది లక్షలు)రూపాయలు ఇప్పించిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు. దీనికి సహకరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్. ఈ కార్యక్రమం లో కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి బండి మహేందర్, కాంగ్రెస్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబెర్ బరిగేల స్వామీ, దంసాని ఎల్లకుమార్, మేకల సుధాకర్, మదురి రాజు చిన్న, చిర్ర శ్రీధర్, వడిచర్ల సుమన్, బుల్లి రవి, మోడెమ్ సంతోష్, దంసాని, రాము, ఉప్పరి రాజు, దంసాని బాలు, సమ్మెట చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతిని ఘనంగా సన్మానించిన ఆలంగీర్ మస్జిద్ కమిటీ



**రాయపర్తి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఆలంగిర్ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి కి శుక్రవారం ముస్లింలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్లవేళలా ముస్లిం సోదరులకు అండగా ఉంటానని మస్జిద్ అభివృద్ధికి పాల్పడుతానని భరోసా ఇచ్చారు. మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్ సాబ్ అంజద్ ఖాన్, మైనారిటీ మండల అధ్యక్షులు అప్రోజ్ ఖాన్, మౌజాన్ ఫిరోజ్ ఖాన్, నయాబ్ సదర్ గౌస్ ఖాన్, మాజీ సదర్ మొహమ్మద్ నయీం, మైనారిటీ సోదరులు ఎస్.కె రఫీ, మహమ్మద్ ఉస్మాన్, మహమ్మద్ మైను, యూసఫ్ ఖాన్, ముస్లిం సోదరులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్థా

## సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి



**రాయపర్తి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** రాయపర్తి గ్రామపంచాయతీలో గత కొంతకాలంగా పేరుకున్న సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ముందుంటానని గ్రామ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ వాటిల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని దగ్గరుండి తొలగింప చేశారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పారిశుద్ధ్యరహిత గ్రామంగా రాయపర్తిని తీర్చిదిద్దుతానని అన్నారు. సందర్భంగా గ్రామంలోని పలు వీధులలో సమస్యలను ప్రజలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తనను నమ్ముకొని సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మెహమూద్, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, వివిధ వార్డ్ నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కరోబార్ రామచంద్రయ్య ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి తల్లి ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి తల్లి ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో శుక్రవారం పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మరియు ఏమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు పూస మధు, మండల పార్టీ నాయకులు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోపా స్వర్ణోత్సవ వేడుకలకు తరలివెళ్లిన గౌడ సంఘం నాయకులు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, డిసెంబర్ 26 :** గౌడ్ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర స్థాయి 50 ఏళ్ల గోల్డెన్ జూబ్లీ మహాసభలు హైదరాబాద్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ చారిత్రాత్మక వేడుకలకు భూపాలపల్లి జిల్లా నుండి పలువురు ప్రముఖులు, ఉద్యోగ సంఘం నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. భూపాలపల్లి నుండి గోపా జిల్లా అధ్యక్షులు బుర్ర సునీత రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి చంద్రమౌళి గౌడ్, హాజరయ్యారు. వీరితో పాటు భూపాలపల్లి గౌడ ఉద్యోగుల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ గారితో పాటు,వేముల సదానందం గౌడ్ (ప్రధాన కార్యదర్శి, భూపాలపల్లి గౌడ ఉద్యో గుల సంఘం) డాక్టర్ రాజబాబు గౌడ్ (సంఘం నాయకులు)చిర్ర రఘు గౌడ్, బుర్ర సునీత గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్ బాలాగోని రమేష్ గౌడ్ ఏరుకొండ రఘు గౌడ్, పెసరు నాగ రాజు గౌడ్, సంఘం బలోపేతానికి, గౌడ వృత్తిదారుల సంక్షేమం కోసం గత 50 ఏళ్లుగా 'గోపా' చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ అధి కారులను, మేధావులను ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషకరమని నాయకులు పేర్కొన్నారు.

# భాధిత కుటుంబాలను పరమర్శించిన రెయిన్బో యూత్





**తరిగొప్పుల డిసెంబర్ 26 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన బండ లక్ష్మి మరియు మంచినీళ్ల చంద్రయ్య బుధవారం రోజున అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలకు రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బొగం అనూప్ ఆధ్వర్యంలో ఇరు కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొగం అనూప్ మాట్లాడుతూ, "మన గ్రామంలో ఎవరికైనా కష్టం వస్తే రెయిన్బో యూత్ అసోసియేషన్ ముందుండి సహాయం చేయడం మా బాధ్యత. ఈ రెండు కుటుంబాలు ఎదుర్కొంటున్న బాధ చాలా బాధాకరం. ఇలాంటి ఆపద సమయంలో ప్రజలందరూ ఆపదలో ఉన్న కుటుంబాలను విలు అయినంత వరకు సాయం చెయ్యాలి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అంకం రాజు, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్

తుంగతుర్తి, డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి): గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండరామారం



గ్రామంలో గెలిచిన వెంటనే మొదటి పనిగా మురికి కాల్వలను సిబ్బందితో కలిసి పరిశుభ్రం చేయించి మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోడేటి యాదగిరి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాధవరం గ్రామంలో పారిశుద్ధ్య పనుల పరిశీలన

మునగాల డిసెంబర్ 26(ప్రజా జ్యోతి): మాధవరం గ్రామంలో పారిశుద్ధ్య పనులు, సైడ్ కాలువలు, సీసీ రోడ్లను సర్పంచ్ ఆరేసురేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మురుగుగా ఉన్న సైడ్ కాలువల్లోని చెత్తను గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించిం



చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండాలనేదే తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండాలనే ఆలోచనతోనే పారిశుద్ధ్య కార్యక్రమాలు, సీసీ రోడ్ల శుభ్రపరిచే పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### సర్పంచ్ అమరబోయిన మట్టయ్య

మునగాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి): గ్రామపంచాయతీలోని 6వ వార్డులో ఈరోజు పారిశుద్ధ్య, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య , ఉప



సర్పంచ్ పగిళ్ల మైబు హాజరై పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు సూరేపల్లి ఉప్పలయ్య, సూరేపల్లి రమేష్‌తో పాటు గ్రామ పెద్దలు షేక్ నజీర్ పాల్గొని కార్మికులను ప్రోత్సహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేసి గ్రామాన్ని అపరిశుభ్రంగా మార్చవద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన గ్రామం కూడా పరిశుభ్రంగా ఉంచుతుందని దాని వలన విష జ్వరాలు ,విషవ్యాధులు ప్రబలకుండా ఉంటాయని కావున ప్రజలు సహకరించాలని సర్పంచ్ మట్టయ్య అన్నారు.

## తాడ్వాయి సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ – బుచ్చి పాపయ్యలకు ఘన సన్మానం

మునగాల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఇటీవల గ్రామపంచాయతీ



సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కొలిశెట్టి రాంబాయమ్మ, బుచ్చి పాపయ్యలకు భవన నిర్మాణ కార్మికులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోదుగులమల్లెపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య

### అధికారులకు వినతిపత్రం ఇచ్చిన: సర్పంచి మల్లేష్

చింతపల్లి డిసెంబర్ 26(ప్రజాజ్యోతి) చింతపల్లి మండలంలోని మోదుగులమల్లెపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో సమస్యను పరిస్కారం చేయాలని కోరుతూ సర్పంచి ముద్దం మల్లేష్ మిషన్ భగీరథ ఏఈ లక్ష్మీ నారాయణకు వినతిపత్రాన్ని అందచేశారు.గ్రామంలో త్రాగునీటి సమస్యతో పాటు నిత్యావసరాలు వాడుకునే నీళ్లు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు తెలిపారు.ఈ సమస్యను త్వరలో పరిష్కారం చేస్తామని ఏఈ తెలిపారు.



# న్యాయం జరిగేంతవరకు రాజేష్ కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుంది

### రాజేష్ మృతిపై సమగ్ర విచారణకు ఆదేశం: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

కోదాడ టౌన్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):



పోలీసుల కస్టడీలో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. రాజేష్ మృతికి దారితీసిన పరిస్థితులను ఆయన తల్లి లలితమ్మను అడిగి తెలుసుకున్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెను ఓదార్చుతూ, న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనపై వారం రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించి నట్లు తెలిపారు.
బాధ్యులైన పోలీసు అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సీఐని సస్పెండ్ చేశారని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూ. 4,12,000 చెక్కును బాధిత కుటుంబానికి నేడు అందజేయడం జరిగిందని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నివసించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 70 సంవత్సరాల తర్వాత కూడా ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగడం అమానుషం అన్నారు. ఈ సందర్భంగా



స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ పర్యటనలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్, కర్ల సుందర్ బాబు, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, గుండెపంగు రమేష్, ఏపూరి సత్యరాజు, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, కుదుముల శ్రీను, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య సిద్దెల శ్రీను, పాతకోట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, సోమపంగు అశోక్, మరియు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ వీర బాలల దినోత్సవం సందర్భంగా జోరా సింగ్, ఫతే సింగ్లకు ఏబీవీపీ నివాళి

దేవరకొండ, డిసెంబర్ 26(ప్రజా జ్యోతి ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ వీర బాలల



దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో జోరా సింగ్ మరియు ఫతే సింగ్ చిత్రపటానికి విదార్థులు పూలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ మొఘలుల అరాచక పరిపాలనను ఎదిరించి ప్రాణత్యాగానికి వెనుకాడనిసిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు 7 సంవత్సరాల ఫతేసింగ్, 9 సంవత్సరాల జొరావర్ సింగ్ వీరగాథను వారి త్యాగాలను దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాలని చిన్నపిల్లలు అయినా సరే తండ్రి, అన్నల బాటలో దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన భారత మాత ముద్దు బిడ్డలు అని నాటి నవాబ్ వజీర్ ఖాన్ చూపెట్టిన ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా చూపెట్టిన భయానికి భయపడ కుండా తమ తండ్రి గురు గోవింద్ సింగ్ గౌరవ మర్యాదలను కాపాడుకుంటూ ఈ దేశ ధర్మ స్వాభిమానాన్ని ఏ విదేశీ దురాక్రమదారుడి ముందు తాకట్టు పెట్టకుండా నవాబ్ 24 డిసెంబర్ 1704 న సజీవ సమాధిని చేస్తున్న సరే వారిలో ఎక్కడ భయము అనేది లేకుండా స్వాభిమానంతో వీరత్వాన్ని ప్రదర్శించి ఈ దేశ ధర్మ స్వాభిమానం అన్నిటికంటే విలువైనదని పసివయసులో ప్రాణత్యాగం చేసి నిరూపించిన ఆ వీర బాలలను వారి త్యాగాన్ని ప్రతి భారతీయుడు ప్రతిదినము స్మరించుకుంటు స్ఫూర్తిగా తీసుకోవలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్, నగర సంయుక్త కార్యదర్శి యలమల హేమసుందర్, సుంకోజు బన్నీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్

చింతపల్లి డిసెంబర్ 26(ప్రజాజ్యోతి) చింతపల్లి మండలంలోని నూతన సర్పంచుల కొత్త ఉత్సహంతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు.ప్రమాణస్వీకారం అనంతరం పంచాయతీల్లో కొలువుతీ



రిన నూతన సర్పంచుల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారు.చింతపల్లి మండలం మోదుగులమల్లెపల్లి గ్రామపంచాయతీ సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ గ్రామంలో పర్యటిస్తు సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న పాఠశాను ఆయన సందర్శించి ఉపాధ్యాయులను,పాఠశాల విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సర్పంచి ముద్దం మల్లేశ్ ని పాఠశాల ఉపాధ్యాయులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర ,తెలంగాణ సాయుధ పోరాటాలలో ముందున్న సిపిఐ పార్టీ

### బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన సిపిఐ

### సిపిఐ పార్టీ 100 వసంతాల సందర్భంగా జెండా ఆవిష్కరణ

### యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

### సిపిఐ ప్రజాప్రతినిధులను సన్మానించిన దామోదర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి) :





దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, తెలంగాణ విముక్తి పోరాటాలలోను సిపిఐ పార్టీ ముందు ఉండి పోరాడిందని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న రోజు సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను దామోదర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు గడిచిన అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్న ప్రజల కోసం నిలబడిన పార్టీ సిపిఐ అని కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై జరిగిన పోరాటంలో వేలాదిమంది సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రజల కోసం ఏర్పడిన సిపిఐ పార్టీని ప్రజలే నడిపిస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. జనవరి 18న ఖమ్మం లో జరిగే సిపిఐ పార్టీ 100 సంవత్సరాల బహిరంగ సభను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం సిపిఐ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చలగొని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, సర్పంచులు ముత్యాల అంజయ్య, కురిమిద్దె వినోద, ఉప సర్పంచ్లు పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు

మునగాల డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి):– కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోదాడలోని ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం శుక్రవారం కూడా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని



ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరం కార్యక్రమాలలో భాగంగా గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురికి కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను విద్యార్థులు శ్రమదానంతో తొలగించారు. అలాగే రోడ్డుకు అడ్డంగా ఉన్న కంపచెట్లను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. గ్రామ నడిబొడ్డులో ఉన్న కళ్యాణ మండపం పరిసరాలను శుభ్రపరచి నీటితో కడిగి పరిశుభ్రతను నెలకొల్పారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతమ్మగూడెంలో నట్టల నివారణ మందుల పంపిణీ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని అంతమ్మగూడెం గ్రామంలో గొర్రెలు మరియు మేకలకు నట్టల



నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 190 మేకలు, 1560 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంతమ్మగూడెం గ్రామ సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి, ఉపసర్పంచ్ బండి మురళి, గొర్రెలు–మేకల కాపరుల సంఘం అధ్యక్షుడు వల్పెరి మహేష్, జుబ్లాక్‌పల్లి ఎల్.ఎస్.ఏ. రమేష్ జి., కుమార్, నర్సింహ, రావుల లింగస్వామి, శివ, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 26, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కలి ఐలయ్య యాదవ్ కోరారు. వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో జక్కలి ఐలయ్య యాదవ్ కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు



తెలిపారు. వేం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వము పార్టీ సమన్వయంతో పని చేస్తున్నదన్నారు. నరేందర్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఐలయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఐలయ్య యాదవ్ కోరారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు నెట్టు శ్రీకాంత్, గోపిలు పాల్గొన్నారు.

## గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

నార్కట్ పల్లి, డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని కొండపాక నీ శుక్రవారంగూడెం గ్రామంలో శుక్రవారం గ్రామంలో ఉన్న గొర్రెలకు మరియు మేకలకు, గ్రామ సర్పంచ్ దాసరి మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి గ్రామంలో ఉన్న మేకలకు, మరియు గొర్రెలకు ప్రతి ఇంటికి నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రవికుమార్, వెంకన్న, రియాజ్, వార్డు మెంబర్ కన్నబోయిన మల్లేష్ యాదవ్, బై రోజు భీష్మ చారి, రైతులు మేక వీరారెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గణిత శాస్త్రం మోడల్స్ అద్భుతం

- కంజర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విజయలత వెల్లడి





ఇందల్ వాయి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్ ) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కంజర లో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామానుజన్ సేవలను గురించి ఉపన్యాసాలు, పాటలు, చక్కని నృత్యాలతో విద్యార్థులు అలరించారు. అదే విధంగా గణితంలోని మెళకువలను సులభ పద్ధతిలో నేర్చుకోవడాని కైన విషయంపై ఆసక్తిని పెంపొందించడానికి విద్యార్థులచే ప్రదర్శింప



జేసినటువంటి అద్భుతమైన గణిత మోడల్స్ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనశాలను కళాశాల ప్రిన్సిపాల్ జి .విజయలలిత ప్రారంభిస్తూ మోడల్స్ అన్నిటి వివరాలు అడిగి తెలుసుకుని తగు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ విద్యార్థినులు చూపించిన ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జ్యోత్స్న, కృష్ణవేణి, దేవకర్ణ, మేనక.కల్పన, నవనీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గ్రామం నుంచి రాష్ట్రస్థాయికి దూకుడు

- బేస్‌బాల్‌లో సత్యశోధక్ విద్యార్థి ప్రదీప్ సత్తా



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 26 (ప్రజా జ్యోతి) చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతూ సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. తెలంగాణ బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29 వరకు మెదక్ జిల్లా మనోహరాబాద్‌లోని తెలంగాణ క్రీడా మైదానంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల విద్యార్థి డి. ప్రదీప్ ఎంపికయ్యాడు.ఈ నెల 20న జక్రానపల్లి మండలం తొర్లికొండలో జరిగిన సబ్ జూనియర్ జిల్లాస్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీల్లో ప్రదీప్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, పలువురు పోటీదారులను వెనక్కి నెట్టి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. నిరంతర సాధన, క్రమశిక్షణతో కూడిన ఆటతీరు ద్వారా ఈ విజయాన్ని సాధించాడని కోచ్‌లు ప్రశంసిస్తున్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రదీప్‌ను శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ ముందుండాలని, క్రీడలు మానసిక వికాసంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్యశోధక్ పాఠశాల పేరు నిలబెట్టేలా ప్రదీప్ రాణించాలని ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొని ప్రదీప్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన ఈ విజయం మరెందరో విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు

# పలు గ్రామాలలో ఉచిత నట్టాల నివారణ పంపిణీ



మోర్తాడ్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండలంలోనితిమ్మాపూర్ శెట్పల్లి ధర్మోర గ్రామాలలో మేకలు గొర్రెలలో ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలు గ్రామాలలో నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామంలో నట్టాల నివారణ మందుల పంపిణీ గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ ఉపసర్పంచ్ తుపాకుల సదానంద గౌడ్ ప్రారంబించారు. జీవాల పెంపకదారులు సుమన్ రాజన్న గంగాధర్ మల్లేశం సాయన్న పశువైద్య సిబ్బంది డాక్టర్ రాజ్యలక్ష్మి ఆఫీసు సబార్డినేట్ మధుకర్ ప్రభాస్ పాల్గొన్నారు. శెట్పల్లి గ్రామంలో సర్పంచ్ విజయ్ కుమార్ ఉపసర్పంచ్ సాయిరాం ప్రారంభించగా జీవాల పెంపకదరులు పేరమ్ రమేష్ సాగర్ ప ధర్మోర గ్రామంలో సర్పంచ్ కర్నాల మానస ఉపసర్పంచ్ మిట్టపల్లి దేవేందర్ ప్రారంభించగా జీవాల పెంపకదారులు రాజేందర్ మల్లేశ్,దుగ్గెన రాజన్న లోసం సాయన్న పశువైద్య సిబ్బంది తాయిసీం పశువైద్య సహాయకుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా శాశ్వత అంగన్‌వాడీ లేదు

ఎస్సీ కాలనీ ప్రజల వినతి – సర్పంచ్‌కు వినతిపత్రం



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 26 (ప్రజా జ్యోతి) సిరికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత 30 సంవత్సరాలుగా శాశ్వత అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడం వల్ల చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాశ్వత భవనం లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రం ఇప్పటికీ అద్దె భవనంలోనే కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో ఎస్సీ కాలనీలో తక్షణమే శాశ్వత అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ కు కాలనీకి చెందిన ప్రేమ్‌కుమార్, పవన్, ప్రణీత్, ప్రగత్, భరత్, భాను ప్రసాద్ కలిసి వినతిపత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రం అద్దె భవనంలో ఉండటంతో చిన్నారులకు సరైన సౌకర్యాలు అందడం లేదని, వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎస్సీ కాలనీ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం శాశ్వత అంగన్‌వాడీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ వినతికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులు



రెంజల్, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందులను నూతన సర్పంచ్ సుహాసిని నితిన్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గల మేకల, గొర్రెల పెంపక దారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ విట్టల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యకు ఎమ్మెల్యే తక్షణ నిర్ణయం

## దోండ్ల వాగు స్మశాన దారికి మొరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాలతో ఉప సర్పంచ్ శోభన్ పనులు



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 26 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో ప్రజలు నెలల తరబడి ఎదుర్కొంటున్న దోండ్ల వాగు స్మశాన వాటిక రహదారి సమస్యకు చివరకు పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతో దోండ్ల వాగు ప్రాంతంలో రోడ్డు కొట్టుకపోయి గుంతలు ఏర్పడి, స్మశాన వాటికకు వెళ్లే మార్గం పూర్తిగా దెబ్బతిని అంత్యక్రియల సమయంలో ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది.ఈ అంశాన్ని గ్రామస్థులు ప్రజాప్రతినిధుల ద్వారా రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన ఎలాంటి ఆలస్యం లేకుండా స్పందించి, తెగిపోయిన చోట్ల తాత్కాలికంగా మొరం పోయించి రాకపోకలు సాగేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేయని ఎమ్మెల్యే వైఖరి మరోసారి స్పష్టమైందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొరం పోసే పనులు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని గ్రామ ఉపసర్పంచ్ గ్యామ శోభన్ వెల్లడిస్తూ, స్మశాన వాటికకు వెళ్లే మార్గం కావడంతో ఈ సమస్యపై ఎమ్మెల్యే వెంటనే స్పందించడం గ్రామ ప్రజలకు పెద్ద ఊరటనిచ్చిందన్నారు."ప్రజలు బాధపడుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టడం నాయకత్వ లక్షణం. ఈ విషయంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి మరోసారి తన బాధ్యతను చాటుకున్నారు" అని ఉపసర్పంచ్ శోభన్ అన్నారు. తాత్కాలికంగా మొరం పనులతో ఇబ్బందులు తగ్గనున్నాయని, త్వరలో శాశ్వత పరిష్కారం కోసం నిధులు చేస్తారని అన్నారు దొండ్ల వాగు బ్రిడ్జి పనులు కూడా ఆయన పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధి అంశాల్లో రాజకీయాలకు అతీతంగా స్పందిస్తూ, ప్రజా అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్న ఎమ్మెల్యే చర్యలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపసర్పంచ్ కాగానే సమస్యలపై దృష్టి నిలిపి ఎమ్మెల్యే ద్వారా సిరికొండ గ్రామ అభివృద్ధికి చర్యలు చేపడుతున్న ఉపసర్పంచ్ గ్యామ శోభన్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దాయన అంటేనే అభివృద్ధి అంటేనే పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం







బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):"ఆ శ్రీనివాసుడు అక్కడ ఆదేశిస్తాడు... ఇక్కడ ఈ శ్రీనివాసుడు అమలు చేస్తాడు" అన్న నానుడికి జీవంత ఉదాహరణగా నిలుస్తున్నారు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి. రాజకీయాల్లో అపారమైన అనుభవం, ప్రజల పట్ల అపారమైన మమకారం కలిగిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.పోచారం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీతో ప్రారంభమై, ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీలో చేరి బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి బలమైన పునాది వేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా టీఆర్ఎస్ పార్టీలో చేరి, స్పీకర్ వంటి అత్యున్నత పదవిని సైతం సమర్థవంతంగా నిర్వహించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా కొనసాగుతూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు.తన స్వగ్రామం "పోచారం" పేరునే తన పేరుగా మార్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నాయకుడు ఆయన. ఆరు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ఒకసారి మాత్రమే ఓటమి పాలైనప్పటికీ, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ, విశ్వాసం ఏమాత్రం తగ్గలేదు.75 సంవత్సరాలు పైబడిన వయసులోనూ ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. మండలాలు, గ్రామాల్లో అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం ఆయన ప్రత్యేకత.నియోజకవర్గంలోని దాదాపు ప్రతి కార్యకర్తను, ప్రతి ప్రజానీకాన్ని పేరు పెట్టి పలకరించడం ద్వారా వారిలో ఉత్సాహం నింపడం పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శైలి. అభివృద్ధి పనుల విషయంలో అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు."రాజకీయాలు శాశ్వతం కావు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు. కానీ ప్రజల కోసం మనం చేసిన సేవ మాత్రం ఎల్లకాలం గుర్తుండాలి" అన్నదే తన జీవిత లక్ష్యమని పోచారం శ్రీనివాస్ రెడ్డి తరచూ చెబుతుంటారు.బాన్సువాడ నియోజకవర్గంలో ఒక్క పేదవాడు కూడా ఇల్లు లేకుండా ఉండకూడదనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయించి, నిర్మింపజేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈ కార్యక్రమం ద్వారా వేలాది పేద కుటుంబాలకు స్వంత ఇంటి కలను సాకారం చేశారు.ఇలా చెప్పుకుంటూ పోతే బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వానికి దాసోహంగా నిలుస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# గెలుపంటే నిజాయితీ, సేవాభావమే

- నిత్యం ప్రజా సేవలో ఉండడమే గెలుపుకు కారణం

భిక్కనూరు, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి ) మారుతున్న కాలానికి అనుగుణంగా, ప్రజాసేవలో నూతన మెలకువలతో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి,



ఈరోజు సర్పంచిగా ఎన్నికై పెద్ద మల్లారెడ్డి లో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. శనివారం రోజు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ లలిత, వేదశ్రీ ఇరువురు శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ ప్రజాసేవలను అందిస్తూ ప్రజా మన్ననలను పొందడంతో ఈరోజు సర్పంచ్ పదవి వరించిందని వారు తెలిపారు.

# రాజంపేట సంతకు కొత్త మార్గం

- ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన పాలకవర్గం
- చావడి వరకు డైలీ మార్కెట్ కొనసాగింపు నిర్ణయం




రాజంపేట డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారాంతపు సంత ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సరైన స్థలం, మౌలిక వసతులు లేకుండా ప్రధాన రహదారులపైనే సంత కొనసాగడంతో రైతులు, మహిళలు, వినియోగదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరిగింది. ఈ సమస్యపై ఈ నెల 20న ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన నూతనంగా ఎన్నికైన రాజంపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం కీలక నిర్ణయం తీసుకుంది. వారాంతపు సంతతో పాటు డైలీ మార్కెట్‌ను ఇక నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి చావడి వరకు కొనసాగించాలని తీర్మానం చేసింది. ఈ నిర్ణయాన్ని సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ప్రజలు సౌకర్యవంతమైన వాతావరణంలో కొనుగోలు చేసే అవకాశం కలగనుంది. గ్రామ ప్రజలు, రైతులు, మార్కెట్ వ్యాపారస్తులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన నూతన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జీవులే అని నిర్లక్ష్యం వద్దు

- సరైన సమయంలో మేకలకు గొర్రెలకు నట్టల మందు తప్పనిసరి
- సర్పంచి చేతుల మీదుగా నట్టల నివారణ మందుల పంపిణీ
- పశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పశువైద్యాధికారి దేవేందర్



బిక్కనూరు,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి) మనుషుల్లో లాగే జంతువులకు కూడా సీజనల్ వ్యాధులు వస్తుంటాయి. అలా అని నిర్లక్ష్యం చేయవద్దు. భిక్కనూరు పట్టణంలో శనివారం పశు వైద్యాధికారి దేవేందర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బాల్యాల రేఖ చేతుల మీదుగా, నటల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ మందుల వల్ల గొర్లు, మేకలు బరువు పెరిగి, ఆరోగ్యంగా ఉంటాయి. అన్ని గ్రామాలలో పశువైద్యాధికారీ నిత్యం పర్యటిస్తూ, పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటూ మందులు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఏటా మూడు నెలలకు ఒకసారి నట్టల మందు వేయించుకోవాలి. ఈరోజు దాదాపు, 2600 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేఖ, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు అని పశు వైద్యాధికారి దేవేందర్ తెలిపాడు.

# శివాయిపల్లి సర్పంచ్‌కు ఎమ్మెల్యే అభినందనలు

- ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలి



రమణారెడ్డిరాజంపేట డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున ఘన విజయం సాధించిన శివాయిపల్లి నూతన సర్పంచ్ బక్కి సంధ్య బాలరాజు కు ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పాలనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలతో కలిసిమెలసి ఉండాల్సిన అనుబంధంపై విలువైన సూచనలు చేశారు. సర్పంచ్ పదవి ప్రజాసేవకు దక్కిన గొప్ప అవకాశమని పేర్కొన్నారు. రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడమే నిజమైన విజయమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అభినందించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో సమన్వయంతో కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

# జక్రాన్పల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ముస్కు చిన్న సాయ రెడ్డి




జక్రాన్ పల్లి , డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) నూతనంగా ఎన్నికైన సర్పంచులు మండల సర్పంచుల ఫోరం సంఘం ఏర్పాటు చేసుకున్నారు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మునిపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు చిన్న సాయ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఉపాధ్యక్షులుగా అప్పల అరుణ్ కుమార్ , శివ ప్రసాద్ , ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీనివాస్ , కోశాధికారి బండి పద్మ సత్యం , లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం బృందాన్ని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### గోవింద్ పూర్ సర్పంచ్‌ను సన్మానించిన

# ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ నరోత్తం



జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ ) జహీరాబాద్ మండలం గోవింద్ పూర్ గ్రామం నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన కవిత వెంకట్ పార్టీ నాయకులతో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం ని మర్యాద పూర్వకంగా కలువగా గెలిచిన సర్పంచ్ కవిత వెంకట్ ను, వారి గెలుపుకు క ృషి చేసి గెలిపించిన మాజీ సర్పంచ్ లను పార్టీ నాయకులను శాలువా కప్పి సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటు గ్రామ అభివ ృద్ధికి క ృషి చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నర్సింలు, రాజు, ఆర్.రాజ్ కుమార్, చెంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఖలీల్,గ్రామ పార్టీ అధ్యక్షులు వీర్ శెట్టి, రమేష్, సుభాష్, తిరుమల్, తదితరులు ఉన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య

# కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్










రాజ్గోక్మాల్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 26 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, , ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించి, వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

# ఉచిత రక్త పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

- జమాతే అహలె హదీస్ అధ్యక్షుడు అబ్దుల్ నయీమ్




కల్హేర్. 26. డిసెంబర్ ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్: పరిసరాల ప్రాంతాలకు చెందిన ప్రజలుఉచిత రక్త పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాహిరీ జమీయత్ ఆహేలె హదీస్ బాధ్యులు అబ్దుల్ నయీం (ఆసిఫ్), మంజర్, అబ్దుల్ మోహిత్ అన్నారు. వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ..షాహిరీ జమీయత్ ఆహేలె హదీస్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో, గ్లోబల్ డయాగ్నోస్టిక్స్ సౌజన్యంతో ఈ నెల 28వ తేదీన నారాయణఖేడ్ పట్టణంలోని ఇబ్రహీం మజీద్ దగ్గర ఉచిత రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్షలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కువ మంది హాజరై పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9393666752 కు సంప్రదించాలని కోరారు.

# తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

- రేఖాంశం ఆధారంగా రూపొందింపు



కొండపాక డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి):-సిద్దిపేట జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పూరోహిత సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా రూపొందించిన తెలుగు క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. సిద్ధిపేట రేఖాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ క్యాలెండర్‌ను రూపొందించడం విశేషం.ఈ క్యాలెండర్ రూపకల్పనను హుస్నాబాద్‌కు చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు భాస్కరాచార్య , ఆయన కుమారుడు సుధీర్ కుమార్ కలిసి దృక్ సిద్ధాంతం ప్రకారం ఖచ్చితమైన గణనలతో సిద్ధం చేశారు.ఈ క్యాలెండర్‌లో తిథులు, వారాలు, నక్షత్రాలు, యోగాలు, పర్వదినాలు తదితర అంశాలను స్థానిక రేఖాంశానికి అనుగుణంగా సమగ్రంగా పొందుపరిచారు. స్థానిక ప్రజల అవసరా లను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ క్యాలెండర్ అర్చకులు, పూరోహితులు మాత్రమే కాక సాధారణ ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సంఘ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర విశ్వబ్రాహ్మణ అర్చక పూరోహిత సంఘం అధ్యక్షులు బుర్గోజు బాల బ్రహ్మాచారి, పెందోట ప్రభాకర చారి, పెందోట విష్ణుమూర్తి, కొత్తపల్లి సత్యనారాయణ, వేగ్గలం నరసింహ చారి, పెందోట వెంకటరమణ, సంగోజు సత్యానంద చారి, పెందోట వేణుగోపాల చారి, కోటేశ్వర చారి, రాజ బ్రహ్మచారి తదితర పూర ప్రముఖులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొండపాక: డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ):-కుకునూర్ పల్లి మండల కేంద్రంలోని పేదలకు మరికొన్ని ఇందిరమ్మ ఇళ్ల ను నిధులను కేటాయించాలి అని కోరుతూ శుక్రవారం మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కుకునూర్ పల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, ప్రజలకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ అభివృద్ధికి తాను ఎప్పుడూ అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దోంతి సత్యం తదితరులు ఉన్నారు

# జనవరి 18న చలో ఖమ్మం

- సిపిఐ వంద సంవత్సరాలు ముగింపు వార్షికోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి



జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలోని సిపిఐ కార్యాలయం పై సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వార్షికోత్సవాల సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని సిపిఐ కార్యాలయము పై జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సింలు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద ప్రజల వెన్నంటే ఉండి వారికి అండగా నిలిచిన పార్టీ అంటే అది కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలంగాణ సాయుధ రైతంగా పోరాటాలు నిర్వహించి రజకా రులకు ఎదిరించి జైల్ కు వెళ్లినటువంటి పరిస్థితి బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులపై అఘైత్యా లకు ఒడిగట్టి కమ్యూని స్టులను ఎంతోమంది మరణాలకు కారకులైనారు. కమ్యూనిస్టులు ఎర్రజెండాలు చేత బట్టి దోతి కొనాలని నడుముకు చుట్టి వీరనారీలు కాసులు పోసుకొని బంధుకులు బరిసెలు చేత పట్టుకొని చిన్నపిల్లల్ని లెక్క చేయకుండా వారిని సంకల హత్తుకుని రచకారులకు ఎదురు నిలిచి వారిని తరిమి తరిమి కొట్టడం జరిగింది ఉద్యమాల చరిత్ర అంటే కమ్యూ నిస్టులు అది ఈరోజు పుట్టగొడుగులు లేక పుట్టుకొచ్చిన పార్టీలన్నీ తెలంగాణ సైదా రైతాంగ పోరాట ఉద్యమాల్ని మేమే నిర్వ హించామని గొప్పలు చెప్పుకుంటున్న బూజువ పార్టీలు ఏ ఉద్యమాలు నిర్వ హించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో బిజెపి పార్టీ ఎక్కడుందని అన్నారు. మిగతా పార్టీలు తమ తమ పార్టీలు ఉనికిని చాటుకోవడానికి ఉద్యమాలు పాల్గొన్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు అని అసలు సిసలు అయినా ఉద్యమకారులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఆరోజు నుండి ఈరోజు వరకు కమ్యూనిస్టులు ప్రజల వెంటే ఉన్నారని ప్రజల మంచి చెడులకు అండగా నిలిచారని అన్నారు. అందుకని వచ్చేనెల జనవరి 18న ఖమ్మంలో నిర్వహిస్తున్నటువంటి సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్స వలా ముగింపు బహిరంగ సభకు 46 దేశాల నుంచి ప్రతి నిధులు రానున్నారు. ఐదు లక్షల మందితో అట్టి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. వార్షికోత్సవాల భాగంగానే తెలంగాణ అన్ని డివిజన్లో సిపిఐ జెండా ఆవిష్కరణలు నిర్వహించడం జరుగు తుందని అన్నారు. అట్టి బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. ఇట్టి కార్యక్రమంలో తంజుము ఏ ఇన్సాఫ్ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అశ్వక్ హుస్సేన్ మరియు పార్టీ నాయకులు కే రాజు శంకర్, గౌస్, రహీమ్. గౌస్, ఇస్మాల్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే దేశానికి ఆర్థిక సంపద

## వాళ్లు లేని పోరాటాలు లేవు: ఆనంద్ సిపిఐ జిల్లా కార్యదర్శి





నారాయణఖేడ్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సిపిఐ పార్టీ 101వ వార్షికోత్సవం సీపీఐ పార్టీ డివిజన్ కార్యాలయం వద్ద జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆ విర్భవించిన ప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల, కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నదన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొందడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగింద న్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర వహించినద న్నారు. బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి హక్కుల కోసం నిరంతరం ప్రజల పక్షాన, కార్మికుల, కర్షకులప క్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాలలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. కమ్యూనిస్టుల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి, సిహెచ్ అశోక్, లక్ష్మణ్, రాములు,సల్మాన్ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ఖాజిపల్లిలో ప్రజా సమస్యలపై ఎంపీ రఘునందన్ రావు ఫోకస్కాలువలు

- చెరువుల పరిశీలన - గ్రామస్తులతో నేరుగా సమావేశం







ఖాజిపల్లి డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) గడ్డ పోతారం మున్సిపాలిటీ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు శుక్రవారం పర్యటించారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలు, సాగునీటి సమస్యలు, డ్రెయినేజ్ పరిస్థితులపై ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు అనంతరం గండి చెరువు కాలువలు, చెరువు స్థితిగతులను పరిశీలించి, నీటి నిల్వలు, కాలుష్య నీటి ప్రవాహంలో ఉన్న అవరోధాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో ఇటీవల నెలకొన్న సమస్యలపై గ్రామస్తులతో ఎంపీ నేరుగా సమావేశమయ్యారు. సాగునీటి కొరత, చెరువుల, కాలువల మరమ్మతుల లోపం, వర్షాకాలంలో కాలుష్య నీటి నిల్వలతో ఇబ్బందులు ఎదురవు తున్నాయని గ్రామస్తులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామ అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోయారు.గ్రామస్తుల మాటలను శ్రద్ధగా విన్న ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సమస్యలన్నింటినీ గమనించి సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడారు. కాలువల శుభ్రత, మెరుగుదలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ఇకపై సహించేది లేదని, అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఖాజిపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని, ముఖ్యంగా సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరలోనే పరిష్కార దిశగా ముందుకు సాగుతాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఖాజిపల్లి మాజీ సర్పంచులు, గద్దె నర్సింహ, నవీన్, సత్యనారాయణ మాజీ ఎంపీటీసీలు, భార్గవ్, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచే ఆట స్థలాలు

-30 కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం, సింథటిక్ ట్రాక్..ఆధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మాణం

- 20 కోట్ల రూపాయలతో పాటి గ్రామంలో వివేకానంద స్వామి స్టేడియం అభివృద్ధి

- పటాన్ చెరు మైత్రి మైదానం వేదికగా ఖేలో ఇండియా కబడ్డీ శిక్షణ అకాడమీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం డివిజన్ పరిధిలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించ డంతోపాటు క్రీడాకారులకు మెరుగైన వసతులతో కూడిన స్టేడియం అందించాలన్న సమున్నత లక్ష్యంతో 30 కోట్ల రూపాయలతో ఖేలో ఇండియా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకి ప్రతిపాదనలు పంపినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఖాసీం బేగ్, బొల్లారం డిప్యూటీ కమిషనర్ కిషన్ లతో స్టేడియం ఏర్పాటుపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం డివిజన్ పరిధిలో స్టేడియం ఏర్పాటు కోసం గతంలోనే ఐదున్నర ఎకరాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ స్థలంలోనే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఖేలో ఇండియా స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 9:30 కోట్ల రూపాయలతో సింథటిక్ ట్రాక్, 14 కోట్ల రూపాయలతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామంలో శివారులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద స్టేడియాన్ని అభివృద్ధి పరిచేందుకు 20 కోట్ల రూపాయలు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అతి త్వరలో నిధులు మంజూరు కాబోతున్నాయని తెలిపారు.. స్టేడియం పరిధిలో 10 కోట్ల రూపాయలతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, మూడు కోట్ల 15 లక్షల రూపాయలతో స్విమ్మింగ్ పూల్, 6 కోట్ల 50 లక్షల రూపాయలతో సింథటిక్ ట్రాక్, 35 లక్షల రూపాయలతో బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా పటాన్ చెరు మైత్రి మైదానంలో ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ మంజూరు అయిందని తెలిపారు. 20 సంవత్సరాల లోపు బాలురు, బాలికలు కబడ్డీ క్రీడలో శిక్షణ పొందవచ్చును తెలిపారు. చిన్న కేంద్రం ఏర్పాటుకు ఏడు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. రాబోయే జనవరి నెలలో అకాడమీ ప్రారంభించనున్నట్లు తెలిపారు.పటాన్ చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి ఒక్కరు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు తన సొంత నిధులతో క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తు న్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన మెగాశిబిరం

- కోస్గకర్ శివా ఆనంద్ గురు స్వాములు



కల్హేర్. 26. డిసెంబర్ {ప్రజా జ్యోతి } సంగారెడ్డి జిల్లాలోని పరిసరాల్లో ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఏమనగా నారాయణఖేడ్ పట్టణం కేంద్రంలోని శ్రీరామ మందిరంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప గురుస్వామి కోస్గికర్ శివానంద్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మానవసేవే మాధవ సేవ అనే సంకల్పంతో గత ఐదు సంవత్సరాలుగా అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిరంతరంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈసారి నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని యువతీ-యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదీన ఉదయం 11 గంటల నుండి ప్రారంభమయ్యే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లు పటేల్ గురుస్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, డి. ఓం ప్రకాష్ గురుస్వామి, సుబ్బారెడ్డి గురుస్వామి, దత్తు గురుస్వామి, రాచప్ప గురుస్వామి, సంగప్ప గురుస్వామి, వంశీ గురుస్వామి, అలాగే నగేష్, మదన్ లాల్, సూర్యకిరణ్, నరేష్ తదితర గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

# మోమిన్ పేటలో గడ్డం శైలజ 5వ వర్ధంతి వేడుకలు







**మోమిన్ పేట డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేటలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి గడ్డం శైలజ 5వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మోమిన్ పేటలోని ఆల్ హెల్ప్ సొసైటీలో అనాథ పిల్లలు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్కెపల్లి సర్పంచ్ సురేందర్, చక్రంపల్లి సర్పంచ్ బాల రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, మానేయ్య, సిరాజు ద్దీన్, బాల్ రెడ్డి, సోమర రవి, గిరి సింగ్, మహేందర్ చారి, చంద్రయ్య, మహిపాల్, ఏ రాజ్ పాషా, ఎజాస్ పటేల్, అస్లాం, అఫ్సర్, కృష్ణ, సామెల్, వెంకట్ రెడ్డి, పర్మయ్య, మోతిలాల్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో వికారాబాద్ జిల్లాకే చేసింది ఏమీ లేదు - మళ్లీ అధికారం ఎలా?

**- ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం: టీ-జేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ విమర్శ**

**పరిగి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** రెండేళ్ల పాలనలో స్వంత వికారాబాద్ జిల్లాకే ఎలాంటి అభివృద్ధి చేయని ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పడం హాస్యాస్పదమని టీ-జేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గ సర్పంచుల సన్మాన సభలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఆయన శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వికారాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గానికి కేటాయిస్తున్న అభివృద్ధి నిధుల్లో కనీసం 10 శాతం కూడా పరిగి, వికారాబాద్, తాండూర్ నియోజకవర్గాలకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోనే గెలుపు అసాధ్యమైన పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎలా గెలుస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఓట్లు సాధిస్తామనుకోవడం భ్రమేనని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోనే బీసీలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అది కేంద్ర పరిధి అంశమని చెప్పి తప్పించుకోవడం బీసీలపై అన్యాయమని మండిపడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ప్రాణహిత-చేవెళ్ల (కాళేశ్వరం) రెండో దశ పనులను ముందుకు తీసుకెళ్లకుండా, కేవలం విమర్శలకే పరిమితం కావడం సరికాదని అన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించి, నల్గొండకు నీళ్లు తరలించేలా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ముదిరాజులకు ఇచ్చిన జీఓ నెంబర్-15 అమలు చేయకపోవడం, బీసీ-డీ నుంచి బీసీ-ఏకు మార్పు చేయకుండా మోసం చేయడం వల్ల వారి మద్దతు కోల్పోతారని హెచ్చరించారు. గత ఎన్నికల్లో ముదిరాజుల మద్దతుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని, కొడంగల్లో కూడా వారి పాత్రను ముఖ్యమంత్రి మరిచిపోయారా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు కృష్ణ, గోదావరి నదుల నుంచి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని, ఇప్పటికైనా హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే వికారాబాద్ జిల్లాలో జిల్లా, రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు బీసీలకు ఇవ్వకుండా, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. రాబోయే రెండున్నరేళ్లలో అయినా మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేసి, అన్ని నియోజకవర్గాలకు సమన్యాయం జరిగేలా నిధులు కేటాయిస్తేనే ప్రజలు మళ్లీ అధికారం ఇవ్వాలా వద్దా అనేది ఆలోచిస్తారని ముకుంద నాగేశ్వర్ స్పష్టం చేశారు.



# తెలంగాణ గిరిజన క్షేత్రాలు-జాతర' పుస్తకావిష్కరణ

**- 34వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఆవిష్కరించిన మణికొండ వేదకుమార్**




**హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** 34వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ సందర్భంగా కొంపల్లి వెంకట్ గౌడ్ వేదికపై 'తెలంగాణ గిరిజన క్షేత్రాలు-జాతర' అనే పుస్తకాన్ని సేదం అర్జు మాస్టర్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. సభాధ్యక్షులుగా దక్కన్ ల్యాండ్ పత్రిక సంపాదకులు వేద కుమార్ తెలంగాణ గిరిజన క్షేత్రాలను చక్కని ఉదాహరణలతో పరిచయం చేస్తూ, పుస్తక రచయిత డా.ధ్యావనపల్లి సత్యనారాయణ పరిశోధనా నైపుణ్యం, పుస్తకంలోని అంశాల ప్రాధాన్యతను వివరించారు. పుస్తక రచయిత డా.ధ్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నాగోబా జాతర ఎంతో ప్రసిద్ధమైనదిగా భావించబడుతుందని, అక్కడ అనేక గిరిజన సంప్రదాయాలు సమ్మేళనంగా కనిపిస్తాయని తెలిపారు. నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆప్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగోబా జాతరను సమ్మక్క-సారలమ్మ జాతరతో పోల్చి, గిరిజన జాతుల సంస్కృతి, సంప్రదాయం, జీవన విధానాన్ని ఈ జాతరలు స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ బట్టు రమేష్ గిరిజన తెగల ప్రజల జీవన విధానాలు, సామాజిక ఆచారాలను వివరించారు. ప్రధాన అతిథి సేదం అర్జు మాట్లాడుతూ ధర్మ, అర్థ, కామ, మోక్ష భావనలతో పాటు భూమి ప్రాధాన్యత, ప్రకృతి విశిష్టతలను ఈ పుస్తకంలో స్పష్టంగా వివరించారని తెలిపారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ హరినాథ్ మాట్లాడుతూ గిరిజన తెగల ఆదివాసీ సంస్కృతుల పై పుస్తకాలు రావడం చాలా అభినందనీయం. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, శరత్ బాబు, ప్రభాకర్, రాపోలు సుదర్శన్, జూగాష్ విలి, విజయ కుమార్, వినాయాక్ రెడ్డి, సుమిద, డా.రాణి ప్రసాద్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ కో-ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- రాజేంద్రనగర్ శంషాబాద్ కొత్త జోన్ల ఏర్పాటుపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హర్షం**
**- ప్రజల వద్దకే పాలన కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** ప్రజల వద్దకే పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచనల మీదకే రాజేంద్రనగర్, శంషాబాద్ జిహెచ్ఎంసి ప్రత్యేక జోన్లుగా ప్రకటించినందుకు శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం పరిపాలన వికేంద్రీకరణ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గత కొంతకాలంగా ఈ జోన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపామని పరిపాలన వేగం ఏర్పడుతుందని కొత్త జోన్ల ఏర్పాటు కోసం పౌర సేవలు మరింత వేగంగా పారదర్శకంగా ప్రజలకు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల కోరిక మేరకే రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలపడంతో జోన్లను ప్రకటించారన్నారు. శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ కొత్త జోన్లు మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఎంతగానో దోహదపడతాయన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్

**- ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**
**- 500 మందికి కంటి పరీక్షలు**
**- 60 మందికి ఆపరేషన్లు అవసరం**





**బోయినపల్లి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించడంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. శుక్రవారం ఓల్డ్ బోయినపల్లి డివిజన్ నాయకులు మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, బుర్రి యాదగిరి ఆధ్వర్యంలో మల్లికార్జుననగర్ రోడ్డు నంబర్-2, పోచమ్మ దేవాలయం సమీపం లోని సదాశివ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబి రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి డాక్టర్లు కార్పొరేటర్కు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం శుక్రవారం ఉదయం 9 గం టల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగింది. ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఐదు కౌంటర్లు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యులు పరీక్షలు నిర్వ హించారు. బీపీ పరీక్షల అనంతరం కంటి పరీక్షలు చేసి, చెవి-ముక్కు-కంటి ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల ఆద రణతో భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తా నని భరోసా ఇచ్చారు. వైద్య శిబిరానికి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా కంటి ఆరోగ్యంపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసర మని, కంటి చూపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని, 415 మందికి కంటి అద్దాలు అవసరమని డాక్టర్లు తెలిపారు.

ఈ నెల 31న కార్పొరేటర్ జన్మదినం సందర్భంగా తన నివాసంలో 415 మందికి స్వంత నిధులతో కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హిందూ, వేణు, వరుణ్, రిటైర్డ్ తహసీల్దార్ రాజేశ్వర రావు, మహేందర్ యాదవ్, ఇర్ఫాన్, రాజు గౌడ్, హరినాథ్, సాయి, గణేష్, దేవేందర్, వీరేష్, లలిత, దుర్గ, మంజుల, కొండమ్మ, దేవి, కవిత, ఆఫీజా, కమల, సునంద, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాండగూడం గోవర్ధన్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు

**హాజరైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం సభ్యులు**



**నందిగామ, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాండగూడెం గోవర్ధన్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు షాద్ నగర్ శివారులోని అనాథ పిల్లలు వృద్ధుల శరణాలయం ఎఫ్‌సిఎన్‌లో జరిగాయి. ఈ సందర్భంగా అనాద వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. సర్దార్ పాపన్న గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గోవర్ధన్ గౌడ్‌ను పూలమాలలు, శాలువలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం సభ్యులు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్,అన్నారం భాను చందర్ గౌడ్, బుయ్యని విజయ్ కుమార్ గౌడ్, జండగూడెం వరుణ్ గౌడ్ పిర్లగూడెం అభిలాష్ గౌడ్, రామక్రిష్ణ గౌడ్, అవినాష్ గౌడ్, బొమ్మ అంజయ్య గౌడ్, మాదారం గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్ష దివస్ - హిందూ సమ్మేళనం

**పరిగి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ ధర్మ ప్రసార విభాగం ఆధ్వర్యంలో ధర్మ రక్ష దివస్ సందర్భంగా హిందూ సమ్మేళనాన్ని ఈ నెల 28వ తేదీ ఆదివారం పరిగి పట్టణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరిగిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ పరిరక్షణ, హిందూ సంస్కృతి-సంప్రదాయాల గొప్పతనం పై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా మహా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంను కూడా నిర్వహించనున్నారు. ఈ హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా శ్రీలత రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి హాజరుకానున్నారు. ప్రధాన వక్తగా మధురవాణి సుభాష్ చందర్, ధర్మ ప్రసార్ తెలంగాణ ప్రాంత సహ ప్రముఖ్ పాల్గొని ధర్మ పరిరక్షణపై ప్రసంగించనున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, బి. శ్రీకాంత్, వేముల సతీష్, మహేందర్ తదితర విశ్వ హిందూ పరిషత్ ధర్మ ప్రసార్ ప్రముఖులు పాల్గొననున్నారు.

"ధర్మం నిలబడితేనే సమాజం నిలుస్తుంది. హిందువు మేల్కొంటేనే దేశం శక్తివంతమవుతుంది" అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి హిందూ బంధువు, యువకులు, మహిళలు, పెద్దలు కుటుంబ సమేతంగా పాల్గొని ధర్మ రక్షణలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం




**యాలాల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** జయాలాల మండల పరిధిలోని అన్న సాగర్ గ్రామంలో గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు కర్రీ సదానందం అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తాండూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అన్న సాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మృతుడి కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిన మృతుడు కర్రే సదానందం కుటుంబానికి ఎప్పుడు పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి శ్రీనాథ్ అనంతయ్య యాదయ్య కొంగిరాజు తదితరులు ఉన్నారు.

# నేషనల్ రైఫిల్ షూటింగ్కు ఎంపికైన పరిగికి చెందిన ముస్తఫా బేగ్

**- సన్మానించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి**





**పరిగి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణానికి చెందిన మిర్జా ముస్తఫా బేగ్ నేషనల్ రైఫిల్ షూటింగ్కు ఎంపిక కావడం పరిగి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచింది. బోపాల్లో ఇటీవల నిర్వహించిన 68వ నేషనల్ రైఫిల్ షూటింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అరత సాధించారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా సాయుధ దళాలు, పారామిలిటరీ, వివిధ ప్రభుత్వ విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 6 వేల మంది షూటర్లు పాల్గొనగా, ముస్తఫా బేగ్ తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ముస్తఫా బేగ్‌ను ఘనంగా సన్మానించారు. క్రమశిక్షణ, కఠిన సాధనతో ఇలాంటి విజయాలు సాధించడం అభినందనీయమని తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ముస్తఫా సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని, క్రీడల్లో పరిగి పేరు జాతీయ స్థాయిలో మరింత వెలుగొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# మృతురాలి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం



**మోమిన్ పేట డిసెంబర్ 26 ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని చిన్న కొల్కొంద గ్రామంలో మంగలి అంతమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్ మృతురాలి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు కలిసి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల కలిసి మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రాములు, రామచంద్రి, కావలి శీను, యాదవ రెడ్డి, రమేష్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న గ్రామ సర్పంచ గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తాం



**యాలాల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని యాలాల్లో తిరిగి శుక్రవారం గ్రామ సర్పంచ్ శివయ్య సమస్యలను తెలుసుకున్నారు గ్రామంలో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన సమస్యలను ఆయన వార్డు సభ్యులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొందరు తమకు నెలకొన్న సమస్యల గురించి, గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి గ్రామ సర్పంచ్ శివయ్యకు వార్డు సభ్యులకు పలువురు సూచించారు. సమస్యలు విన్న గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అశోక్ యాదయ్య ఉపసర్పంచ్ తదితరులు ఉన్నారు.

# పూడూరు కిష్టాపూర్ పేరిట డివిజన్ పునర్విభజన హర్షణీయం

**- ఇటబోయిన బాబు యాదవ్**



**మేడ్చల్, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పూడూరు కిష్టాపూర్ పేరిట డివిజన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని గత పూడూరు గ్రామ పంచాయితీ మాజీ సర్పంచి బాబు యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమవబడిన పూడూరును వార్డుల పునర్విభజనలో భాగంగా కొత్తగా కిష్టాపూర్ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడంతో పాటు అభ్యంతరాలను స్వీకరించింద. కాగా పూడూరు పేరిట డివిజన్ ను ఏర్పాటు చేయాలని పలువురు అధికారులకు వినతులను అందజేయడంతో సానుకూలంగా స్పందించిన ఉన్నతాధికారులు పూడూరు - కిష్టాపూర్ పేరిట డివిజన్ ఏర్పాటు చేస్తూ జిహెచ్ఎంసి అధికారులు గెజిట్ విడుదల చేయడం హర్షణీయమని బాబు యాదవ్ అన్నారు.

## అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా పునీతం

మేడిపల్లి డిసెంబర్ 26( ప్రజా జ్యోతి)

మండలంలోని కొండాపూర్ గ్రామంలో శుక్రవారం ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతవసంతాల ముగింపు ఉత్సవాలు గ్రామ శాఖ కార్యదర్శి చెరుకూరి రాజేశం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఎద్దండి



భూమయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎర్ర జెండా కింద అనేక పోరాటాలు, అసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలితాలను గురించి మాట్లాడారు. 1925 డిసెంబర్ 25 న పుట్టిన భారత కమ్యూనిస్టు పార్టీకి వంద సంవత్సరాలు నిండయాన్నారు ఎర్రజెండా ఎన్ని చీలికలుగా చీలిన పేదల పక్షాన నిలిచి త్యాగాలతో పునీతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కార్యదర్శి మునుగూరి హనుమంతు, ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి ఎదులాపురం దుబ్బరాజం, గ్రామ వికాస ఐక్యవేదిక అధ్యక్షులు పిట్టల నారాయణ, ప్రజానాట్యమండలి ప్రెసిడెంట్ చిట్యాల లక్ష్మణ్, కార్యకర్తలు రాంపెల్లి రవీందర్, బొల్లె రాజం, ఎదులాపురం శ్రీనివాస్, అనుమల బుచ్చన్న, తాటిపాముల చిన్నన్న, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పుష్య మాసం షష్టి సందర్భంగా సూర్య ధన్వంతరి దేవాలయం లో మహిళలచే ప్రత్యేక కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్,డిసెంబర్ 26,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 డిసెంబర్ 26 పుష్య మాసం, శుక్ల పక్షం,శుక్రవారం షష్టి పర్వదినం పురస్కరించుకొని,సూర్య ధన్వంతరి దేవాలయం లో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం మాతలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పారాయణం





అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు తదుపరి కోరిన కోరికలు తీరుట కొరకు అమ్మ వారికి ముడుపులు కట్టారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, భారతల గీత,త్రివేణి, కృష్ణ వేణి, సుమలత,హర్షిని,యశోద,వాణి, రుచిత,నీరజ,ఉషా రాణి, సన్నిహిత,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

కొడిమ్యాల,డిసెంబర్ 26,(ప్రజాజ్యోతి):

కొడిమ్యాల మండల డబ్ల్యూజేఐ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్,కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్,కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు జగన్నాథ



రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బూర్ల రమేష్,ఉపాధ్యక్షుడిగా గుండు రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బర్ల నరేష్,కార్యవర్గ సభ్యులుగా రేగుల కుమార్,కోలా గవాస్కర్, ఓరుగంటి మనోజ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా పాటుపడతానని,నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యావేత్త కాసుగంటి సుధాకర్ రావు మృతి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి



జగిత్యాల పట్టణానికి చెందిన విద్యావేత్త,పారిశ్రామిక వేత్త,సామాకవేత్త కాసుగంటి సుధాకర్ రావు మృతి.భారతీయ నాగరికత విద్యా సమితి అధ్యక్షులు కాసుగంటి సుధాకర్ రావు(80) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ, గురువారం రాత్రి హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మృతి చెందారు విద్యావేత్తగా, సామాజిక వేత్తగానే కాకుండా, పారిశ్రామికవేత్తగా జగిత్యాల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేరొందారు.జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ తో పాటు శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాల పేరిట గ్రామీణ ప్రాంత విద్యార్థులకు , గోదావరి వ్యాలీ ఇండస్ట్రీస్ స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఆపన్న హస్తము అందించదంతో పాటుగా వ్యవసాయదారులకు ఆధునిక పనిముట్లు తయారు చేయించడంతో వ్యవసాయదారులకు దగ్గరి బంధువయ్యాడు.అంతేకాకుండా సమాజ సేవలో ముందుండి, జగిత్యాలలో రోటరీ క్లబ్ ను ప్రారంభించి, తద్వారా ఎన్నో సేవలు అందించి, సామాజికవేత్తగా సమాజంలో ముందున్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందజేశారు.విద్యావేత్తగానే కాకుండా సామాజిక సేవా భావంతో స్వచ్ఛందంగా సేవలందించి, వ్యవసాయదారుల బంధువుగా నిలిచిన కాసుగంటి సుధాకర్ రావు మృతి పట్ల జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే డా.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఏ వి ఎవిఎల్ ఎన్ చారి, ఎన్.రాజు, టి వి సూర్యం, కొత్త ప్రతాప్, త్రివేణి సాగర్, ఎన్నాకుల అశోక్ తదితరులు మరియు భారతీయ నాగరిక విద్యాసమితి అధ్యాపక బృందం తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

# గంజాయి నిర్మూలనకు క్రీడలే ఆయుధం

### అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ సెమీఫైనల్‌లో సామాజిక సందేశం.. కోరుట్లలో యువతకు స్పష్టమైన సూచన

కోరుట్ల, డిసెంబర్ 26 ప్రజాజ్యోతి

కోరుట్ల పట్టణంలో యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుతూ,






క్రీడల వైపు మళ్లించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ సెమీఫైనల్ మ్యాచ్ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ మ్యాచ్ కేవలం క్రీడా పోటీలకే పరిమితం కాకుండా, గంజాయి నిర్మూలన, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించే వేదికగా మారింది.ముఖ్య అతిథులుగా రాజకీయ, మీడియా ప్రముఖులు ఈ సెమీఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు వసీం,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్, ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ,సీనియర్ రిపోర్టర్ మిర్జా ముక్రం బైగ్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసి, మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, కోరుట్ల పట్టణంలో మొట్టమొదటిసారిగా గంజాయి నిర్మూలన లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతను గంజాయి, బీడీ, గుట్కా, సిగరెట్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలనే స్పష్టమైన లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించడాన్ని కొనియాడారు.యువత జీవితాన్ని నాశనం చేస్తున్న గంజాయి, గుట్కా, సిగరెట్ లాంటి మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలి. ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు క్రీడలే సరైన మార్గం అని వారు స్పష్టం చేశారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొంది స్తాయని, ఇలాంటి టోర్నమెంట్‌లు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని అన్నారు.ఈ టోర్నమెంట్‌లో వేరే రాష్ట్రాలకు చెందిన జట్లు, క్రీడాకారులు పాల్గొనడం ఎంతో సంతోషకరమని ముఖ్య అతిథులు తెలిపారు. దీని ద్వారా కోరుట్ల పట్టణానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు లభిస్తోందని, స్థానిక యువతకు మరింత ఉత్సాహం, ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.యువతను చెడు అలవాట్ల నుంచి దూరం చేసి, క్రీడల ద్వారా ఉత్తమ మార్గంలో నడిపించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న అజార్ భాయ్ ను ప్రత్యేకంగా అభినందించారు.స్వంత ఖర్చులతో, సామాజిక బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయం అన్నారు.క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీని క్రమబద్ధంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించి, యువతను క్రీడల వైపు మరింతగా ఆకర్షించాలని కోరారు.సమాజానికి స్పష్టమైన సందేశం అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ద్వారా మత్తు పదార్థాలకు దూరం క్రీడలే జీవితం అనే సందేశం కోరుట్ల పట్టణం అంతటా బలంగా వినిపించిందని పలువురు అభిప్రాయపడ్డారు. యువత, క్రీడాకారులు ఈ సందేశాన్ని జీవితంలో అమలు చేయాలని ముఖ్య అతిథులు పిలుపునిచ్చారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన నాచుపల్లి సర్పంచ్

★ పెండింగ్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దూకుడు<★ నాచుపల్లి సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి

కొడిమ్యాల,డిసెంబర్ 26,(ప్రజాజ్యోతి):

మండలం నాచుపల్లి గ్రామంలో నూతనంగా









ఎన్నికైన సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి బాధ్యతలు చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా అడుగులు వేశారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా,పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించారు.దొంగలమర్రి వద్ద ఎండిపోయి ప్రమాదకరంగా ఉన్న చెట్టు తొలగింపు,కొన్ని నెలలుగా గ్రామ పంచాయతీ వెనుకాల చెత్తతో నిండి ఉన్న డ్రైనేజీని మెరుగుపరచడం,అలాగే తాగునీటి కొరత తలెత్తకుండా మంచి నీటి బావికి కొత్త మోటార్ బిగించడం,8వార్డులో గత 10సంవత్సరాలుగా పగిలిపోయి ఉన్న పైప్ లైన్ రిపేర్,బీరప్ప వాడలో గత 5 సంవత్సరాలుగా రిపేర్ లో ఉన్న నల్ల పైప్ లైన్ సమస్యను బాగు చేయడం వంటి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న తదితర పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.నిధుల కొరత ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తానని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా వేగంగా పనులు ప్రారంభించడంతో నాచుపల్లి గ్రామస్తుల్లో నూతన పాలకవర్గంపై ఆశలు పెరిగాయి.బొడ్డెల్లి భరత్,అంజయ్య,వార్డు సభ్యులు చిర్ర అరుణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## మోత్రాయిపల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్ బీజేపీలో చేరిక

ముస్తాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి ):

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో ముస్తాబాద్ మండలంలోని మోత్రాయిపల్లె గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన మెంగని శ్రీనివాస్ గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ





(బీజేపీ)లో అధికారికంగా చేరారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మెంగని శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవను మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో బీజేపీ పార్టీలో చేరినట్లు మెంగని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఉచిత కంటి శిబిరం

వేములవాడ డిసెంబర్, 26: ప్రజాజ్యోతి.

రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో వేములవాడ పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చీకోటి సంతోష్ ఆధ్వర్యంలో మాతృశ్రీ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య



శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉచిత కంటి చికిత్సతో పాటు కంటి ఆపరేషన్ ఉచితంగానే నిర్వహిస్తామని తెలిపారు.చికిత్స అనంతరం అవసరం ఉన్నవారికి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కటకం శ్రీనివాస్, బచ్చు వంశీకృష్ణ, మారంకుమార్, కట్కూరి శ్రీనివాస్,తోట. నర్సయ్య,కొక్కుల బాలకృష్ణ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల అవస్థలు నియంత్రణ లోపం.. భక్తులకు శాపం

వేములవాడ డిసెంబర్, 26:ప్రజాజ్యోతి.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు. రాజన్నను దర్శించుకున్న భక్తులు అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం, బోనాలు చెల్లించడం అనవాయితీ. ఈ క్రమంలో శుక్రవారం వేకువజామున నుండే వేలాది సంఖ్యలో భక్తులు బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు వేలాదిగా తరలివచ్చిన భక్తులను నియంత్రించడం, సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోనాలతో తరలివచ్చి గంటల కొద్ది క్యూలైన్లలో వేచి ఉన్నప్పటికీ అమ్మవారి దర్శన భాగ్యం కలగడం లేదని, చివరికి బయట నుండే అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని వెళ్తున్నట్లు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు వాపోయారు. ఇది చాలదు అన్నట్లు క్యూలైన్లలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఒకానొక సమయంలో తోపులాట జరిగింది. అయితే




వీఐపీ, ప్రముఖుల దర్శనాలపై చూపిన చొరవ ఆలయ అధికారులు సామాన్య భక్తుల సౌకర్యాలపై చూపలేదని దీంతో అమ్మవారి సాక్షిగా మహిళా తల్లులకు, చంటిపిల్లలకు, వృద్ధులకు, దివ్యాంగులకు ఇబ్బందులు తప్పడం లేదని, ప్రణాళిక లేని పనులు తమ పాలిట శాపంగా మారినట్లు పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నారాయణపూర్‌లో సమ్మక్క–సారలమ్మ గద్దెల వరకు బీటీ రోడ్లకు శ్రీకారం

### 95 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

సుల్తానాబాద్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)

సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్–కొదురుపాక గ్రామాల మధ్యలో ఉన్న సమ్మక్క–సారలమ్మ గద్దెల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు పనులకు ప్రభుత్వం రూ.95 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ... నాణ్యత ప్రమాణాలతో సమ్మక్క–సారలమ్మ దేవాలయాలకు వెళ్లే రోడ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పంట కోత అనంతరం కొయ్య కాలును కాల్చవద్దని రైతులకు సూచించారు. అలా చేయడం వల్ల భూమిలోని సారవంతం తగ్గిపోతుందని చెప్పారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, శాస్త్రజ్ఞులతో కలిసి పంటల మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత భూములకు మంచి విలువ పెరుగుతుందని అన్నారు. సమ్మక్క రోడ్డు నిర్మాణానికి ఇరుపక్కల రైతులు సహకరించాలని, ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి 33 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరిగేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినపల ప్రకాష్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలక సతీష్, పన్నాల రాములు, గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్, ఉత్తమ కుమారి మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు, కోదాటి తిరుపతి రావు, అన్నమనేని మాధవరావు, కొండలరావు, వార్డు సభ్యులు కల్లేపల్లి దేవేందర్, హరీష్‌రావు, శ్రీనివాస్, బాల్సని సుజాత, రమేష్ గౌడ్, గర్వంద రజిత, సతీష్ గౌడ్, రఘుపతిరావు, దేవర్నేని సాగర్‌రావు, భూషణ్, వేణి, రాజా గౌడ్, వర్ధినేని సాగర్‌రావు, ఎలిగేటి సదానందం, మల్లికార్జున గౌడ్, కల్లేపెల్లి శంకర్, రాజమల్లు లవయ్య, కిషోర్, మహేష్, పృథ్వీరాజ్, నాగేష్ శ్రవణ్, రవి, సాయి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పాపటపల్లి గ్రామంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు




రఘునాథపాలెం ప్రజా జ్యోతి రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పావురాల వెంకటేశ్వర్లు మాతృమూర్తి పావురాల శేషమ్మ, ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.పాపటపల్లి మాజీ సర్పంచ్ సిగ సుగుణ బంధువులు రైల్వే కాలనీ నివాసి సిగ సుజాత, అనారోగ్యంతో మృతి చెందారు.వారి పార్దివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్..నాయకులు చెన్నబోయిన సైదులు, మాజీ ఎంపిటిసి నాగండ్ల భద్రయ్య,మల్లికార్జున్, రామచంద్రయ్య, సంజీవరావు, రమేష్, శంకర్, పావురా ల నర్సయ్య, వార్డ్ మెంబర్లు కస్తాల శ్రీను, మల్సూర్, రామలింగం, లింగన్న బోయిన ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# వందనపు ఇంట శ్రీనివాస కళ్యాణం



సత్తుపల్లి డిసెంబర్26(ప్రజా జ్యోతి) పట్టణంలోని ద్వారకాపురి నందు వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, ఆలయ పర్యవేక్షకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ సారధ్యము లో ధనుర్మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన ఇంటింటా శ్రీనివాస కళ్యాణం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హనుమాన్ నగర్ లోని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ గృహంలో శ్రీనివాస కళ్యాణం ఏర్పాటు చేయడమైనది. ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి ఉదయ్ కుమార్ ఆచార్యులు, కొత్తగూడెం వాస్తవ్యులు శ్రీమాన్ ప్రతాపం గిరిధరాచార్యుల బ్రహ్మత్వంలో శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్రోణంరాజు మల్లికార్జున శర్మ సంకీర్తనతో భక్తులు పరవశం చెందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కుమార్,ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్,వందనపు మురళీకృష్ణ, ప్రభాకరరావు, ఇమ్మనేని ప్రసాద్,దొడ్డా శ్రీనివాస్,పోలిశెట్టి శ్రీ శివకుమార్,నల్లజాల చంద్రరావు,గంగిశెట్టి జగదీష్,గుండు ఉమామహేశ్వరరావు, రతికంటి సత్యబాబు, రాజీవ్ రెడ్డి గోళ్ళవినయ్ కుమార్,గాధంశెట్టి సతీష్, కాకర్ల జగన్,వెంకటేశ్వర దీక్షాదారులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ను పురస్కరించుకొని
# స్టేజి పినపాకలో మహా అన్నదానం
- పెరుగు ప్రసాద్ దంపతులకు ఘన సన్మానం




తల్లాడ, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్): వైరా మండల పరిధిలోని స్టేజి పినపాక గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెరుగు ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక చర్చి వద్ద అన్నదానాన్ని ఏర్పాటు చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంత ప్రజలు హాజరయ్యారు. అనంతరం పెరుగు ప్రసాద్ దంపతులకు గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. ముఖ్య అతిథులుగా ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రంగా జనార్ధన్, కామినేని శ్రీనివాసరావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మొరంపూడి మధు, పరుచూరి రామారావు, తన్నీరు నాగేశ్వరావు, తన్నీరు సత్యం, అనుములు వెంకటేశ్వరరావు, ఇనపనూరు రమేష్ ఇనపనూరి నాగార్జున కొత్తపల్లి అర్జున్ రావు, మంచినీళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 58వ డివిజన్, దొరన్న నగర్ నిరుపేద
# కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- ఖమ్మం జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు
- దుర్గ భవాని కుటుంబానికి రూ: 10,000 ఆర్థిక సహాయం



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి ఇటీవల కాలంలో తల్లిదండ్రులను కోల్పోయి గత ఐదు సంవత్సరముల నుండి బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటూ ఇద్దరి తోబుట్టువులతో జీవనం సాగిస్తూ హైదరాబాదులో కిమ్స్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ 58వ డివిజన్, దొరన్న కాలనీ చెందిన తురక వినయ్ కుమార్ పరమపదించారు అని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబానికి అండగా నిలిచి వారి కుటుంబానికి ధైర్యం చెబుతూ,కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని మనోధైర్యం కల్పిస్తూ దహన సంస్కారాలు నిమిత్తం మానవతా దృక్పథంతో రూ: 10,000 లను అందించి అంతిమ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులువాలబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్న దొరన్న కాలనీవాసులు మున్నేన జగన్, దేరంగుల నగేష్,ముత్యం సూర్య, బండి యాదగిరి,ఎడ్ల శేషగిరి, కుంచపు ప్రసాద్, దోమల నాగేశ్వరరావు, బచ్చలకూర గురుమూర్తి, గుండేటి నాగేశ్వరరావు, దేరంగుల సమ్మయ్య, తురక ఎల్లయ్య, ఫణితి శరత్ చంద్ర, పోడిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ని సన్మానించిన
# జామై మజీద్ సదర్ కమిటీ



కారేపల్లి, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలో గల జామా మసీదు సదర్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ, వార్డు సభ్యులైన మహమ్మద్ యాకుబ్అలీ, షేక్ సర్దార్ ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, గ్రామ అభివృద్ధి నా ధ్యేయంగా పనిచేస్తాను, మసీద్ అభివృద్ధిలో నేను కూడా తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జామై మజీద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ, కమిటీ సభ్యులు షేక్ అబ్దుల్ మతిన్,యాకుబ్ పాషా, షేక్ శంషుద్దీన్, తాజుద్దీన్ ఉద్దండుఖాన్,మత పెద్దలు మహమ్మద్ బాబు, అంకుష్ మహమ్మద్ పాషా జావిద్, సద్దాం, సాబీర్.,షబ్బీర్, ఫారుక్ ముజామిల్, ఫిరోజ్, చాంద్ పాషా,మదీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం.. మీ నిర్లక్ష్యం..?
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేని అసమర్థ ప్రభుత్వం
- మంత్రుల ఇలాఖాలోనే జర్నలిస్టులకు అన్యాయం
- దేవకి వాసుదేవ రావు, బిజెపి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఇకపై రాజీలేని ఉద్యమ మార్గమే శరణ్యమని, ఈ పోరాటంలో భవిష్యత్తులో కూడా బీజేపీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్–2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలతో పాటు జిల్లా నాయకుల స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి, ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ - 2843) జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ,జర్నలిస్టుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇళ్ల స్థలాల అంశంలో కొనసాగుతున్న నిర్లక్ష్యం తీవ్రమైన ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు.ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమోదంతో జీవో 147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల (23 ఎకరాల 2 కుంటలు) ప్రభుత్వ భూమిని ఈరోజు వరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యమే కాకుండా, జర్నలిస్టుల పట్ల చూపుతున్న స్పష్టమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవ రావు తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్లో ఉన్నప్పటికీ, వారి ఇలాఖాలోనే నాలుగో స్తంభానికి న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. జీ.వో తో విధాన పరమైన అనుమతి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా పట్టా జారీ కాకపోవడం అధికార యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యమైందని,స్పష్టమవుతోందని, పేర్కొన్నారు. 'జీవో ఉంది, భూమి ఉంది, అర్హత ఉంది, అయినా జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?' అని ఆయన నిలదీశారు.ఇదిలా ఉండగా, ఖమ్మం జర్నలిస్టుల భూముల పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్లోని, జవహర్లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ఖమ్మానికి కూడా వర్తిస్తుందని,చెబుతూ జర్నలిస్టులను మభ్యపెడుతున్నారని, దేవకి వాసుదేవ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తీర్పు పూర్తిగా అక్రమ హౌసింగ్ సొసైటీలు, నకిలీ సభ్యత్వాలు, భూ దందాలకు సంబంధించిన ప్రత్యేక కేసు మాత్రమేనని, ప్రభుత్వ జీ.వో ఆధారంగా సంక్షేమంగా జర్నలిస్టులకు కేటాయించాల్సిన భూములకు అది వర్తించదన్న విషయం చట్టపరంగా స్పష్టమని ఆయన వివరించారు. సంబంధం లేని తీర్పును అడ్డం పెట్టుకుని ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని నిలిపివేయడం చట్టబద్ధం కాదని, ఇది ఫైళ్లను ముందుకు నడపకుండా ఆపేందుకు చేస్తున్న పరిపాలనా మభ్యపెట్టడమేనని,ఘాటుగా వ్యాఖ్యానించారు. కేటాయించిన భూములు ఏ అక్రమ సొసైటీకి చెందినవో, ఏ కోర్టు స్టే ఉందో అధికారులు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. జీ.వో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించే వరకు బీజేపీ మౌనంగా ఉండబోదని, అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని,ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రతకు సంబంధించిన మౌలిక హక్కుల ఉద్యమమని పేర్కొంటూ,మంత్రులు తక్షణమే స్పందించి తమ ఇలాఖాలోనే న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, టి.బి.జే.ఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి వెంకట్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, షేక్ సోందుమియా, మామిడాల కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్–2843) జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.

# ఘనంగా కిన్నెరసానిలో గిరిజన గురుకుల స్వర్ణోత్సవ ర్యాలీ
- నినాదాలతో మారుమోగిన డ్యాం ప్రాంతం - 28న వేడుకలకు సర్వం సిద్ధం






పాల్వంచ(టౌన్),డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల,కిన్నెరసాని డ్యాం సైట్లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకల నేపథ్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.పాఠశాల గేట్ నుంచి రాజపురం వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు,పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు."జై గురుకులం", "స్వర్ణోత్సవ వేడుకలు విజయవంతం కావాలి"అంటూ నినాదాలు చేస్తూ డ్యాం సైట్ ప్రాంతాన్ని మారుమోగించారు.ర్యాలీకి స్థానిక సర్పంచ్ వజ్జా రామకృష్ణ జెండా ఊపి ప్రారంభం చేశారు.ఈ నెల 28న జరిగే స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ చక్రవర్తి నేతృత్వం వహించారు.పాఠశాల అభివృద్ధి,గురుకుల విద్య గొప్పతనాన్ని చాటేలా ఈ ర్యాలీ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకల విజయార్థం 100 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన తేజావత్ హరిలాల్ను శాలువాతో ఘనంగా సన్మానించారు.పూర్వ ఉపాధ్యాయులు యస్కే ఖాదర్,రమేష్ రెడ్డి,శ్రీనివాస్ కుమార్,ధారావత్ తావురియా,గొంది వెంకటేశ్వర్లు, పడిగా సత్యనారాయణ,రమేష్ రాథోడ్,హాతిరం,వాసం రామకృష్ణ దొర తదితరులు ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ— పాఠశాల అభివృద్ధితో పాటు పూర్వ ఉపాధ్యాయులను సన్మానించడం గర్వకారణమని,తమ సేవా కాలంలో స్వర్ణోత్సవ వేడుకలు జరగడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ వితరణ:ఈ కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ పాల్వంచ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలకు వాటర్ ప్లాంట్ను అందజేశారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో రవి రాథోడ్, నజీర్, ఈరులాల్, కుంజా రాజేష్, భీముడు, హాతీరాం, వజ్జా శివ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐకు వందేళ్లు కొత్తగూడెంలో భారీ ర్యాలీ
- జెండా ఆవిష్కరణలు
- ఈ దేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ
- 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



కొత్తగూడెం,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంకాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు నిర్వహించారు. డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హమీలీ వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు.అనంతరం పాషా మాట్లాడుతూ 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ నేటితో శత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారత జాతీయ స్వతంత్రోద్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న ఆస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడిత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థాపనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా పనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యలపరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత



బూర్గంపహాడ్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):మండలంలోని సారపాకకు చెందిన వైష్ణవి మిల్క్కృష్ణమూర్తి చిన్న కుమారుడు సాయిఇటీవల శబరిమల యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండంతో శుక్రవారం మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి రూ.10వేలు,సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్ రూ.10వేలు ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ రూ.5వేలు వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా యువజన అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పత్తి వెంకటేశ్వర రెడ్డి,నాయకులు తిరుపతి చంటి,కాటం వెంకట్రాంరెడ్డి,రహీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణదారులకు
# బయో డిగ్రేడబుల్ కవర్లు పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం చర్చి కాంపౌండ్ ప్రాంతంలో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా కేఎంసీ శానిటరీ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లయ్య శుక్రవారం దుకాణదారులకు,చిరువ్యాపారులకు బయో డిగ్రేడబుల్ కవర్లను ఉచితంగా అందజేశారు.ఒక్కో దుకాణానికి కేజీ కవర్లను శానిటరీ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లయ్య తో జవాన్ ఆనంద్ కలిసి అందించారు.ఈ సందర్భంగా శానిటరీ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని, బయో డిగ్రేడబుల్ కవర్లను మాత్రమే ఉపయోగించాలని వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## పంచముఖ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మాసోత్సవ యజ్ఞ కార్యక్రమం

ఖానాపూర్ డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి)

పవిత్ర ఉత్తర వాహిని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో మాస ఉత్సవ యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గత నెల శాస్త్ర యుక్తంగా ప్రతిష్టింపబడ్డ పంచముఖ





హనుమాన్ దేవాలయం మండల పూజా సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞం కార్యక్రమాలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు ఆలయ ప్రతిష్ట అనంతరం ప్రతినెల మాసోత్సవ యజ్ఞ కార్యక్రమాలు సంవత్సరం పాటు నిర్వహించి వార్షికోత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందని దీనివల్ల గ్రామ ప్రజల శాంతి సౌభాగ్యాలతో పాటు ఆలయ ప్రతిష్ట బంధనం జరిగి మేలు కలుగుతుందని సందీప్ శర్మ అన్నారు కార్యక్రమంలో మంత్ర రాజం దేవేందర్, నరసింహ స్వామి,మధురె రాజేశ్వర్ దంపతులతో పాటు పలువురు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోర్ ఆచార్యా ప్రత్యేక పూజలు స్వామివారికి అభిషేక అలంకార కార్యక్రమాలను నిర్వహించారు ప్రకృతి సిద్ధమైన అటవీ ప్రాంతంలో గల ఈ ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించారు ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు నిర్వాహకులు సింగ్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల రాజేశ్వర్ తోట హనుమంతు జోగు రాజేశ్వర్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ డాక్టర్ రాము మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారం శ్రీనివాస్ గౌరికర్ రాజు ఎనుగందుల సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్-1 వీసాల్లో జాప్యంతో తీవ్ర ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. ఢిల్లీ, వాషింగ్టన్‌లోని అమెరికా అధికారులతో ఈ విషయంపై చర్చించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వీసా ప్రక్రియలో నెలకొన్న అనిశ్చితి వల్ల భారతీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా డిసెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం.. వీసా దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్ చేయాల్సి రావడం, క్షుణ్ణమైన తనిఖీల వల్ల ప్రక్రియ నెమ్మదించింది. దీనివల్ల గతంలో కొన్ని వారాల్లో పూర్తయ్యే స్టాంపింగ్ ప్రక్రియ ఇప్పుడు ఏకంగా 2026 వరకు రీషెడ్యూల్ అవుతున్నాయి. ఈ జాప్యం వల్ల వందలాది మంది టెక్కీలు సెలవులపై భారత్‌కు వచ్చి, తిరిగి వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. కేవలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగులే కాకుండా వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కూడా ఈ జాప్యం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. అనేక మందికి ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉండగా, విద్యార్థుల విద్యా సంవత్సరం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది. గూగుల్, ఆపిల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా తమ భారతీయ ఉద్యోగులకు వీసా స్టాంపింగ్ లేనిదే ప్రయాణాలు చేయవద్దని ఇప్పటికే అంతర్గత హెచ్చరికలు జారీ చేశాయి. అమెరికా వీసా అపాయింట్‌మెంట్‌ల షెడ్యూలింగ్ లేదా రీషెడ్యూలింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమకు అనేక ఫిర్యాదులు వచ్చినట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ అంశం అమెరికా సార్వభౌమాధికార పరిధిలోనిదే అయినప్పటికీ.. తమ ఆందోళనలను అమెరికా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. కెనడాలో గుండెపోటు కారణంగా భారత సంతతి వ్యక్తి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఘటనపైనా భారత్ స్పందించింది. ఆయన భారత సంతతి వ్యక్తే అయినప్పటికీ.. అతడికి కెనడా పౌరసత్వం ఉందని స్పష్టం చేసింది. ఆ విషయంలో కెనడా ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొంది. తీవ్ర ఛాతీనొప్పితో తన భర్తను ఆసుపత్రిలో చేర్పించినప్పటికీ చికిత్స కోసం దాదాపు ఎనిమిది గంటలు వేచిచూడాల్సి

# మేడారం ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

**కనివిని ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర నిర్వహణ**

**శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు.**

**మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..**

**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..**

**ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..**

**సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..**

**పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం..**

**930 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..**

ఏటూర్ నాగారం డిసెంబర్ 26 ప్రజా జ్యోతి

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతు న్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు



తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన



పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస



క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతున్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహకరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటను న్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తీ అవుతాయి.మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రమాదం: టెక్కీ మృతి

మొదటిపేజీ తరువాయి..

అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై పునీత్, అతడి స్నేహితుడితో కలిసి గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలికి వస్తున్నాడు. అయితే పునీత్ వేగంగా బైక్‌ను నడపడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.
ఈ క్రమంలో పునీత్, అతడి స్నేహితులు కిందపడిపోయారు. బైక్ నడుపుతున్న పునీత్ యాదవ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న అతడి స్నేహితుడు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని గాయపడ్డ వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే పునీత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వంపై కేసీఆర్ సమరశంఖం

మొదటిపేజీ తరువాయి..

ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల ముఖ్య నేతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమై పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేశారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ నీటి కేటాయింపు లకు అంగీకరించడం ద్వారా దక్షిణ తెలంగాణ రైతాంగానికి తీరని అన్యాయం చేస్తోందని కేసీఆర్ మండిపడ్డారు. ఈ అన్యాయాన్ని ఎండగట్టడమే కాకుండా, క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యపరచడానికి మూడు ఉమ్మడి జిల్లాల్లో మూడు భారీ బహిరంగ సభలను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగిలో ఒక సభను, నల్గొండ జిల్లాలోని దేవరకొండ లేదా కొండమల్లేపల్లిలో రెండో సభను, మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యంత భారీ స్థాయిలో మూడో సభను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ బహిరంగ సభలను ప్రారంభించాలని కేసీఆర్ నేతలకు దిశానిర్దేశర చేశారు. సంక్రాంతి పండుగ కంటే ముందే ఒక సభను నిర్వహించి, పండుగ తర్వాత మిగిలిన రెండు సభలను పూర్తి చేయాలా? లేక మూడు సభలను సంక్రాంతి తర్వాతే వరుసగా నిర్వహిం చాలా అనే అంశంపై తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ముఖ్యంగా ఈ మూడు సభలకు కేసీఆర్ స్వయంగా హాజరై ప్రసంగించబోతుండటంతో అటు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. గత పదేళ్ల తమ పాలనలో చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పోలుస్తూ ప్రజల్లోకి వెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో వెనకడుగు వేయకూడదని ఆయన నేతలకు స్పష్టం చేశారు. ఈ సభల ద్వారా దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును తిరిగి నిరూపించుకోవాలని చూస్తోంది




## ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

## సాహస బాలలకు బాల పురస్కార్ అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

ఈ ఏడాది రాష్ట్రపతి భవన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బిహార్ చిన్నోడు వైభవ్ సూర్యవంశీ సహా పలువురు చిన్నారులు 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్'ను అందుకున్నారు. పురస్కార గ్రహీతల్లో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ. వీరిలో వ్యోమప్రియ ప్రదర్శించిన సాహసం, శ్వాన్ సింగ్ ఉదారత పలువురి హృదయాలను కదిలించింది.కరెంట్ షాక్ నుంచి ఓ బాలుడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన 8 ఏళ్ల చిన్నారి వ్యోమ ప్రియ తరఫున ఆమె తల్లి అర్చనా శివరామకృష్ణన్ రాష్ట్రపతి నుంచి పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్తెను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'నా కుమార్తె తరఫున ఈ అవార్డు తీసుకుంటున్నా. అప్పుడు మా అమ్మాయికి ఎనిమిదేళ్లు. మా అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న పిల్లల పార్క్‌లో మిగతా చిన్నారులతో కలిసి ఆడుకుంటోంది. అక్కడ అండర్‌గ్రౌండ్ కేబుల్‌పై ఏర్పాటు చేసిన స్లైడ్‌పై ఆడుకుంటున్న ఆరేళ్ల పిల్లాడు అకస్మాత్తుగా పడిపోయాడు. ఆ చిన్నారిని కాపాడదామని వెళ్లిన నా కూతురుకు కరెంట్ షాక్ తగిలింది. ఆ ఘటనలో మా ప్రియతో పాటు ఆ బాలుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. కేబుల్ దెబ్బతిని ఉండటంతో స్లైడ్‌కు షాక్ రావడమే అందుకు కారణమైంది. అంత చిన్న వయసులోనే ధైర్యం ప్రదర్శించిన నా బిడ్డ ఇప్పుడు నేరుగా వచ్చి ఈ అవార్డు తీసుకొని ఉంటే ఎంతో సంతోషించేవాళ్లం అంటూ అర్చనా ఉద్వేగభరితంగా చెప్పారు. 2024 మేలో తమిళనాడులోని కొయంబత్తూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.'ఆపరేషన్ సిందూర్ సమయంలో ఓ పదేళ్ల బాలుడు మన సైనికులకు బాసటగా నిలిచాడు. అడగకముందే వారికి మంచినీరు, పాలు, టీ, లస్సీ.. వంటివి అందిస్తూ తనవంతు సాయం చేశాడు. అతడే శ్వాన్ సింగ్. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాకు చెందిన ఆ బాలుడి ధైర్యసాహసాలు, ఉత్సాహానికి ప్రశంసించిన సైన్యం అతడి చదువుకయ్యే ఖర్చులు పూర్తిగా భరించేందుకు ముందుకొచ్చింది. ఈ క్రమంలో తాజాగా శ్వాన్ సింగ్‌ను ఇప్పుడు బాలల పురస్కారం వరించింది. ఈ అవార్డును తాను కలలో కూడా




ఊహించలేదని చిన్నారి సంతోషం వ్యక్తంచేశాడు. ఏటా డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్ నిర్వహిస్తారు. భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. 14 ఏళ్లకే వరల్డ్ రికార్డ్స్ క్రియేట్ చేస్తున్న ఈ చిచ్చరపిడుగును.. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అతడు శుక్రవారం ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నాడు. క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ అరుదైన గౌరవం లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఇటీవల ఎంట్రీ ఇచ్చిన వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ, 84 బంతుల్లో 190 పరుగులతో చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. బిహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్లో సత్తా చాటి.. రంజీల్లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడి (12)గా రికార్డు సాధించాడు. అలానే ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్ తరఫు వేగవంతమైన సెంచరీ నమోదు చేయడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ వంటి పటిష్ట బౌలింగ్ విభాగం ఉన్న జట్టుపై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి.. ఐపీఎల్ చరిత్రలోనే చిన్న వయసులో ఈ ఘనత సాధించిన భారత తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం భారత అండర్-19 జట్టు తరఫున వైభవ్ ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లలోనూ అండర్-19 వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదు చేశాడు. ఇటీవల అండర్-19 ఆసియా కప్-2025లోనూ, అలానే తాజాగా దేశీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లోనూ వైభవ్ దుమ్ములేపాడు. బుధవారం అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్.. 84 బంతుల్లో 190 పరుగులు సాధించాడు. తద్వారా లిస్ట్-ఎ క్రికెట్‌లో అత్యంత వేగంగా 150 పరుగుల మార్కు దాటిన బ్యాటర్‌గా వరల్డ్ రికార్డును క్రియేట్ చేశాడు. ఇలా చిన్న వయసులోనే క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీని.. పిల్లలకు అందించే అత్యున్నత పురస్కారం ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో భారత ప్రభుత్వం సత్కరించింది. రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న వైభవ్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. బాల్ పురస్కార్‌ను 5-18 ఏళ్ల మధ్య వయసు గల పిల్లలకు సాహసం, సంస్కృతి, వాతావరణం, నవకల్పనలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు తదితర విభాగాల్లో అందజేస్తారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967